# మన్నెంలో...

సంపుటి20 సంఖ్య3 జూలై - సెప్టెంబరు - 2016

## ఆదివాసీల ఆగం పండుగ



ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

## సంపాదకీయం

సాధారణ ప్రజలు, తమ దైనందిన జీవన పోరాటంలో పడిపోకుండా నిలబడేందుకు ప్రభుత్వం నుండి ఆసరా కోసం చూస్తుంటారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రభుత్వాలను ఇందుకోసమే ఓట్లు వేసి ఎన్నుకుంటారు. తమ ప్రతినిధులుగా శాసనసభకు, పార్లమెంటుకు వెళ్ళిన ప్రజా ప్రతినిధులు తమ కష్టాలను కడతేర్చే శాసనాలను రూపొందిస్తారని వారు ఆశిస్తారు. ఇదేమైన అత్యాశ? కాదుకదా! ఇది ప్రజాస్వామిక వ్యవస్థ యొక్క ప్రాధమిక లక్షణం, లక్ష్యం కూడా కదా? కాని ప్రభుత్వాలే లేని కొత్త సమస్యలను వారికి సృష్టిస్తే, దశాబ్దాల పోరాటాలు, ఆరాటాలు, ఆకాంక్షల కారణంగా శాసన వ్యవస్థలు చేసిన చట్టాలు అమలుకు నోచుకోకపోతే వారు ఏం చెయ్యాలి? వచ్చే ఎన్నికల వరకు ఎదురు చూడటమేనా...?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి రికార్డుల కంప్యూటరీకరణ పేరుతో తెచ్చిన 'వెబ్‌లేండ్' రైతులకు ముఖ్యంగా పేదరైతులకు కొత్త కష్టాలు తెచ్చిపెట్టింది. రైతుల చేతిలో వున్న భూమి రికార్డులకు విలువ లేకుండా పోయింది. కరణాలు, మునసబులు, ముఠాదార్ల ఏలుబడిలో తమ చేతిలో ఎలాంటి రికార్డు లేని రైతులు అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. రైతుల ఒత్తిడితో వచ్చిన ఆంధ్రప్రదేశ్ పట్టాదారు పాసు పుస్తకాల చట్టం (1971) రైతుల చేతిలో పట్టాదారు పాసుపుస్తకం / టైటిల్ డీడ్ అనే రెండు రికార్డులు వుంచి వారు మాటిమాటికి గ్రామ రెవెన్యూ అధికారులపై ఆధారపడవలసిన పరిస్థితిని తప్పించింది. 'వెబ్-లేండ్' తిరిగి మరో రూపంలో పాత పద్ధతికి దారి చూపింది. కంప్యూటరు సాఫ్ట్‌వేరులో ఏ భూమి ఎప్పుడు మారిపోతుందో తెలీదు. దీనిపై ప్రభుత్వానికి రైతులు, వారి ప్రతినిధులు ఎన్ని విజ్ఞప్తులు సమర్పించిన ఎలాంటి స్పందన లేదు.

ఇక ఆదివాసీలకు అడవుల విషయంలో చారిత్రిక అన్యాయం జరిగిందని సాక్షాత్తు దేశ పార్లమెంటు అంగీకరించి చేసిన చట్టం అటవీ హక్కుల చట్టం. ఈ చట్టం 2006లో వచ్చినా అది అమలు కావటం లేదు. ఆదివాసీలను (రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రకారం) కాపాడవలసిన కార్యనిర్వహక వర్గం (ఎగ్జిక్యూటివ్) నిర్వాకాలు ఎలా వున్నాయో ఈ సంచికలోని "ఆదివాసీ భూవివాదాలలో తీర్పుల బాగోతం" అనే వ్యాసం మనకు వివరిస్తుంది. ఎటుచూసినా, పరిస్థితి నిరాశజనకంగానే వుంది. మార్పు వస్తుందని ఆశిద్దాం!

ఇందులో....


ఆదివాసీల భూ వివాదాల్లో తీర్పుల భాగోతం ........ 1
G.O.Ms.No. 271, సవరణలు ఏం చెబుతున్నాయి? ........ 4
అటవీ హక్కుల చట్టం అమలు కొరకు ప్రభుత్వానికి లేఖ ........ 9
ఆన్-లైన్ భూమి రికార్డులు-వ్యవసాయదార్ల హక్కులపై న్యాయ సదస్సు ........ 11
ప్లాస్టిక్ వాడకం నివారణకు అడ్డతీగలలో ప్రచార కార్యక్రమం ........ 19
అటవీ హక్కులచట్టంపై తరచూ ఎదురయ్యే ప్రశ్నలు ........ 21
ఉత్తమ యువ సామాజిక కార్యకర్త పురస్కారం ........ 23
పరిచయ్, పాడేరు విభాగం కార్యక్రమాల నివేదిక ........ 27
మృతదేహా దాన ఉద్యమం ........ 29
వార్తలు - విశేషాలు ........ 32



'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.



**ఎడిటోరియల్ టీం**

పి.యస్. అజయ్‌కుమార్
ఎల్. మల్లిక్
పి. రఘు
పి. త్రినాధరావు
టి. కాంతారావు

**అడ్వైజరీ కమిటీ**

కె. గంగారావు
ఇ. మహాలక్ష్మి
బి. సూర్యం
బి. చక్రధర్
ఎ. సూర్యనారాయణ
ఎ. కృష్ణారావు
పి. గున్నమ్మ

**చిత్రకారులు**

బి. హరి

**ప్రచురణకర్త**

'పరిచయ్'
ప్లాట్ నెం. 110, ఎండాడ
సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర
విశాఖపట్నం - 530 045
ఫోన్ : 0891-2526663
2735332
e-mail : mannemlo@laya.org.in
Web : www.laya.org.in

**ముద్రణ**

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**
29-42-18,
ఎస్.బి.ఐ. కోలని
జడ్జికోర్టు ఎదురుగా
విశాఖపట్నం - 530 020
ఫోన్ : (0891) 2565270




# ఆదివాసీల భూ వివాదాల్లో తీర్పుల భాగోతం

ఆదివాసీ భూమి కథలు ఏవి చూసినా అవి ఎప్పటికీ కంచికి చేరినట్లు కనిపించవు. దేనిలోనైనా అధికార్ల నిర్లక్ష్యం మరియు ఆదివాసీల రక్షణ చట్టమైన భూమి బదిలీ నియంత్రణ 1 ఆఫ్ 70 అమలులో తీవ్రమైన వైఫల్యమే మనకు దర్శనమిస్తాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసీల భూమి పరాయీకరణను అరికట్టడం, అలాగే గతంలో పరాయీకరణకు గురైన ఆదివాసీ భూములను తిరిగి ఆదివాసీలకు ఇప్పించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం.

ఆదివాసీలకు న్యాయం ఇప్పటికీ ఆమడదూరంలో ఉందని చెప్పడానికి పశ్చిమ గోదావరి జిల్లా, బుట్టాయగూడెం మండలంలోని తూర్పు రేకులకుంట ఆదివాసీ గ్రామ నివాసీ, కోయ మహిళ, చోడి దుర్గ భూమి కథే ఒక మంచి ఉదాహరణ. ఇది, భూమి తగాదాలలో న్యాయం కోసం ఒక ఆదివాసీ మహిళ పడ్డ అగచాట్లు, ఎదుర్కొన్న ఇబ్బందులకు, అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలోని న్యాయ పాలనా యంత్రాంగాల అనుచిత, దళారీ, చట్ట విరుద్ధ పని తీరుకు అద్దంపట్టే ఒక విషాద గాథ కూడా.

ఆదివాసీలకు న్యాయం ఇప్పటికీ ఆమడదూరంలో ఉందని చెప్పడానికి పశ్చిమ గోదావరి జిల్లా, బుట్టాయగూడెం మండలంలోని తూర్పు రేకులకుంట ఆదివాసీ గ్రామ నివాసీ, కోయ మహిళ, చోడి దుర్గ భూమి కథే ఒక మంచి ఉదాహరణ. ఇది, భూమి తగాదాలలో న్యాయం కోసం ఒక ఆదివాసీ మహిళ పడ్డ అగచాట్లు, ఎదుర్కొన్న ఇబ్బందులకు, అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలోని న్యాయ పాలనా యంత్రాంగాల అనుచిత, దళారీ, చట్ట విరుద్ధ పని తీరుకు అద్దంపట్టే ఒక విషాద గాథ కూడా.

ఈ కథ ఒక దశాబ్దం క్రితం ప్రారంభమైంది. వివరాల్లోకి వెళితే, ఒక ఆదివాసీ మహిళ, బుట్టాయగూడెం మండలంలోని తూర్పు రేకులకుంట అనే షెడ్యూల్డ్ గ్రామంలో అక్రమంగా ఆదివాసేతరుల అక్రమంగా స్వాధీనంలో ఉన్న ఆర్.ఎస్. నెం. 571/2లో 5.56 ఎకరాలు మరియు ఆర్.ఎస్. నెం. 1469లో 10.72 ఎకరాల భూమిని తిరిగి ఆదివాసీలకు ఇప్పించాలని కోరుతూ, కె.ఆర్.పురం, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (ఎస్.డి.సి. - గిరిజన సంక్షేమం) కోర్టులో ఒక కేసు వేసింది. ఎస్.డి.సి. కోర్టు ఒక సుదీర్ఘ విచారణ తరువాత 2006 సంవత్సరంలో కేవలం 4.72 ఎకరాలకు మాత్రమే ఆదివాసీలకు అనుకూలం ఒక ఉత్తర్వును జారీ చేసింది.

సర్వే నెం. 1469లోని 10.72 ఎకరాల భూమి, అలాగే ఆమె ఫిర్యాదు చేసిన మరో సర్వే నెంబరులోని మిగిలిన భూమి (0.84 ఎకరాలు)ని ఈ కోర్టు తిరస్కరించింది. అయితే ఈ మిగిలిన రెండు భూముల కోసం ఆదివాసీ పక్షాలు తిరిగి ఎల్.టి.ఆర్. చట్టం క్రింద ప్రభుత్వ ప్రతినిధి అయినటువంటి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ కోర్టులో అప్పీలు చేసాయి.

జిల్లా కలెక్టర్, ప్రత్యర్థులకు నోటీసు జారీ చేసి విచారణను చేపట్టి ఎస్.డి.సి., కోర్టు

**అశ్వమేధ యాగమైనా చెయ్యవచ్చు గాని ఆడపిల్ల పెళ్ళి చేయలేము**

తీర్పునే ఖాయం చేస్తూ 2011 సం॥లోనే తీర్పును ఇచ్చారు. అయితే ఈ 4.72 ఎకరాల విషయంలో ఆదివాసీలకు అనుకూలంగా ఉత్తర్వు వచ్చినప్పటికీ, దానిని బుట్టాయగూడెం ఎం.ఆర్.ఒ. అమలు చేయకపోవడమనేది కథలో గమనించాల్సిన విషయం. నిజానికి కనీసం 4.72 ఎకరాలైనా తమకు దక్కుతుందనే ఆశలో ఆదివాసీలు ఉన్నారు.

ఇదిలా వుండగా, ఈలోపు ఆదివాసేతర పక్షాలు (పార్టీలు) ఈ 4.72 ఎకరాలకు సంబంధించి ఎస్.డి.సి. జారి చేసిన ఉత్తర్వు ఎస్.ఆర్. నెం. 15/2005ను సవాలు చేస్తూ జిల్లా కోర్టులో ఒక అప్పీలు పెండింగులో వుందని ఒక తప్పుడు సమాచారిన్నిస్తూ, ఎ.పి. హైకోర్టులో ఒక రిట్ పిటీషన్ (డబ్ల్యూ.పి. 11159 ఆఫ్ 2016) ఫైల్ చేసాయి. దీనిలో ఈ భూమి నుండి అధికారులు తమను ఖాళీ చేయించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా దానిపై తమకు గల స్వాధీనహక్కులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఒక్క కలం పోటుతో కథ మొత్తం అడ్డం తిరిగింది. ప్రత్యర్థుల వాదనలకు విలువనిచ్చిన హైకోర్టు 'జిల్లా కోర్టులో వారి అప్పీలు పరిష్కారమయ్యేంత వరకూ ఎస్.డి.సి. ఉత్తర్వును పరిగణలోకి తీసుకోవద్దని' ఆదేశిస్తూ సంబంధిత అమలు అధికారులకు ఏప్రిల్ **2016**న ఒక ఉత్తర్వును జారీ చేసింది. వాస్తవానికి ఎస్.డి.సి. ఉత్తర్వుకు వ్యతిరేకంగా జిల్లా కోర్టులో వేయబడిన అప్పీలుపై గతంలోనే జిల్లా కలెక్టరు నిర్ణయం తీసుకోవడం, **2011**లోనే అది పరిష్కారమైపోవడం జరిగినప్పటికీ, వారు కావాలనే ఆ విషయాన్ని దాచిపెట్టారు.

ఒక్క కలం పోటుతో కథ మొత్తం అడ్డం తిరిగింది. ప్రత్యర్థుల వాదనలకు విలువనిచ్చిన హైకోర్టు 'జిల్లా కోర్టులో వారి అప్పీలు పరిష్కారమయ్యేంత వరకూ ఎస్.డి.సి. ఉత్తర్వును పరిగణలోకి తీసుకోవద్దని' ఆదేశిస్తూ సంబంధిత అమలు అధికారులకు ఏప్రిల్ 2016న ఒక ఉత్తర్వును జారీ చేసింది. వాస్తవానికి ఎస్.డి.సి. ఉత్తర్వుకు వ్యతిరేకంగా జిల్లా కోర్టులో వేయబడిన అప్పీలుపై గతంలోనే జిల్లా కలెక్టరు నిర్ణయం తీసుకోవడం, 2011లోనే అది పరిష్కారమైపోవడం జరిగినప్పటికీ, వారు కావాలనే ఆ విషయాన్ని దాచిపెట్టారు.

కేవలం తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికే గిరిజనేతరులు ఎస్.డి.సి. ఉత్తర్వుకు వ్యతిరేకంగా హైకోర్టులో అప్పీలును ఫైలు చేసారు. వాస్తవానికి జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పు పునః సమీక్ష అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుంది. అయితే గిరిజనేతర్లు దురుద్దేశపూర్వకంగా దాఖలు చేసిన మరొక అప్పీలు విచారణ జిల్లా కలెక్టర్ చేపట్టడం.

రాష్ట్ర ప్రభుత్వ (గిరిజన సంక్షేమ శాఖా మంత్రి/ గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి) పునః సమీక్ష అధికారాన్ని న్యాయ విరుద్ధంగా సొంతం చేసుకోవడమే కాకుండా, 2011 సం.లో ఈ 4.72 ఎకరాల విషయంలో ఆదివాసీలకు అనుకూలంగా జిల్లా కలెక్టరు ఇచ్చిన తీర్పును కూడా పట్టించుకోకుండా గిరిజనేతరులకు అనుకూలంగా మరొక ఉత్తర్వు (ఎస్.ఆర్.ఎ. 16/2016/ఎఫ్.2)ను ఆగష్టు 10, 2016న జారీ చేయడం చట్ట విరుద్ధం.

ఆదివాసీలకు గల సహేతుకమైన, చట్టబద్ధ అవకాశాలన్నిటిని బలవంతంగా అధికారులే కాలరాస్తున్నారని చెప్పడానికీ, నిజమైన ఆదివాసీ హక్కుదారులకు కనీసం ఒక నోటీసు కూడా ఇవ్వకుండా జిల్లా కలెక్టర్ తన ఇష్టానుసారంగా / ఏకపక్షంగా జారీ చేసిన ఉత్తర్వే (ఎస్.ఆర్.ఎ. **16/2016**) ప్రబల నిదర్శనం.

ఆదివాసీలకు గల సహేతుకమైన, చట్టబద్ధ అవకాశాలన్నిటిని బలవంతంగా అధికారులే కాలరాస్తున్నారని చెప్పడానికీ, నిజమైన ఆదివాసీ హక్కుదారులకు కనీసం ఒక నోటీసు కూడా ఇవ్వకుండా జిల్లా కలెక్టర్ తన ఇష్టానుసారంగా / ఏకపక్షంగా జారీ చేసిన ఉత్తర్వే (ఎస్.ఆర్.ఎ. 16/2016) ప్రబల నిదర్శనం.

గతంలో జరిగిన ఒక ఆదివాసీ భూ వివాద విషయంలో (డబ్ల్యూ.పి. నెం. 34638/ 2015) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సంజయ్ కుమార్ తీర్పు ఇస్తూ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు కోర్టు పని తీరు కక్ష్యదారుల విలువైన హక్కులను కాలరాయడంగానే కనిపిస్తుంది' అని ఒక తీవ్రమైన వ్యాఖ్య చేసారంటే, దీనిపై దృష్టి పెట్టడం ఎంతైనా అవసరం.

అనుచితమైన ఈ వివాదాల్లో బలవంతంగా చిక్కుకొన్న ఒక దురదృష్టవంతురాలైన ఆదివాసీ మహిళగా ఈమె "వీటి మూలంగా తాను ఎంతో డబ్బు ఖర్చు చేయాల్సి వచ్చిందని, ఖర్చు ఇప్పటివరకూ రూ. 35,000 దాటిపోయిందని, ఇది కూడా తాను గిరిజనేతరుల దగ్గరే అప్పు తీసుకోవలసి వచ్చిందని దీనికి తోడు జిల్లా కలెక్టరు కొత్తగా ఇచ్చిన ఉత్తర్వు వల్ల ఇప్పుడు మరింత అప్పుల ఊబిలోకి



కూరుకుపోయే ప్రమాదం వుందని" విచారం వ్యక్తం చేసింది. ఆదివాసీల భూమి సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులే సమస్యలకు కారణం కావడం నిజంగా దురదృష్టకరం.

పౌర న్యాయ నిర్వహణ బాధ్యతల్లో కీలకమైన న్యాయ సంబంధ లేక అందుకు సమాంతరమైన అధికారాలు కలిగివున్న రెవెన్యూ అధికారులు, తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నప్పుడు వారిని అడ్డుకొనుటకు రాష్ట్ర గవర్నరు జోక్యం కల్పించుకోవడం భారత రాజ్యాంగ ఐదవ షెడ్యూల్డ్ నిబంధనల ప్రకారం తప్పనిసరి.

జూ

– **డా॥ పల్లా త్రినాథరావు,** అడ్వకేట్
(తెలుగు అనువాదం, **ఎల్. మల్లిక్**)

---

*(29వ పేజి తరువాయి భాగం)*

**ఆదివాసీ మహిళలకు అక్షరాస్యతా కార్యక్రమం :**

పాడేరు సమీపంలోని ఆడారిమెట్ట గ్రామం, లయ కార్యాలయం నందు పరిచయ్ విభాగం తన రెగ్యులర్ ప్రోగ్రాంలో భాగంగా 1-6-2016 నుండి 5-6-2016 వరకు ఐదు రోజులపాటు ఆదివాసీ మహిళలకు అక్షరాస్యతా కార్యక్రమం నిర్వహించింది. గతంలో 10 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సభ్యుల సౌకర్యం దృష్టిలో పెట్టుకొని (ఆడవాళ్ళు ఒకేసారి పదిరోజులు ఇంటిని వదిలి రావడం కష్టమని) ఈసారి కొంత విరామంతో ఐదేసి రోజుల చొప్పున రెండు దశల్లో నిర్వహించడం జరిగింది. విశాఖ ఏజన్సీ ప్రాంతాల నుండి మొత్తం 20 మంది ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

సభ్యులను వారి వారి సామర్థ్యాలను బట్టి ఏమీ రాని వారికి సంతకం, అది వచ్చిన వారికి అచ్చులు, హల్లులు, ఒక మాదిరిగా అక్షరాలు గుర్తు పట్టగలిగిన వారికి చిన్న చిన్న వాక్యాలు, కథల పుస్తకాలు చదివించడం, వ్రాయించడం ద్వారా ఈ ఐదు రోజుల్లో వారి వారి స్థాయిల్ని మరింత పెంచడం జరిగింది. అక్షర జ్ఞానంతో పాటు మహిళలకు అత్మస్థైర్యం, నాయకత్వ లక్షణాలు వంటి వ్యక్తిత్వ అభివృద్ధి, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, సంస్కృతి, సంప్రదాయాలు, పర్యావరణ పరివర్తన ప్రభావాలు, ప్రత్యామ్నాయాలు, సుస్థిర వ్యవసాయ పద్ధతులు వంటి సామాజిక అంశాలు, పొదుపు సంఘాల నిర్వహణ, వ్యాపార దక్షత, జీవనోపాదుల మెరుగు వంటి ఆర్థికాంశాలు ఆటపాటలు, బోధనా పద్దతుల ద్వారా నేర్పించడం జరిగినది.

**అక్షర జ్ఞానంతో పాటు మహిళలకు అత్మస్థైర్యం, నాయకత్వ లక్షణాలు వంటి వ్యక్తిత్వ అభివృద్ధి, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, సంస్కృతి, సంప్రదాయాలు, పర్యావరణ పరివర్తన ప్రభావాలు, ప్రత్యామ్నాయాలు, సుస్థిర వ్యవసాయ పద్ధతులు వంటి సామాజిక అంశాలు, పొదుపు సంఘాల నిర్వహణ, వ్యాపార దక్షత, జీవనోపాదుల మెరుగు వంటి ఆర్థికాంశాలు ఆటపాటలు, బోధనా పద్దతుల ద్వారా నేర్పించడం జరిగినది.**

రెండు దశలు పూర్తయిన తరువాత సంస్థ వీరికి సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి మహిళా సాధికారత విభాగం ఆదివాసీ మహిళా కార్యకర్తలు, ఇ. మహాలక్ష్మి, పి. భవాని, కె. మహేశ్వరి, సి.హెచ్. పద్మ కుమారి మరియు కె. కాంతమ్మ ట్రైనర్స్‌గానూ, ఎ. పద్మావతి నిర్వహకులుగా వ్యవహరించారు. ఇన్-పుట్ సెషన్స్ (తరగతుల నిర్వహణ)కు సంస్థలోని ఇతర ఫీల్డ్ కో-ఆర్డినేటర్లు ఎన్. శ్రీనివాసరావు, వి. రవీంద్ర మరియు డి.ఎల్.రాజు రిసోర్స్ పర్సన్స్‌గా తమ సహాయ సహకారాలను అందించారు.



**ఎన్. శ్రీనివాసరావు**
ఫీల్డ్ కో-ఆర్డినేటర్, పరిచయ్, పాడేరు

ఎండకు ఎండదు ఏమిటి? వానకు తడియదు, వాయించు - గుస గుస వచ్చే కోతవ్వా! ఊకదు జరుగదే కోతవ్వ? (రూపాయి)




## G.O.Ms.No. 271, సవరణలు ఏం చెబుతున్నాయి?

భూమి హక్కులు – పట్టాదారు పాసు పుస్తకాల చట్టానికి ప్రభుత్వం 1989లో సమగ్రమైన నియమాలను రూపొందించింది. ఈ సంవత్సరం ఈ చట్టానికి సవరణ చట్టాన్ని ఆమోదింపజేసిన ప్రభుత్వం దానికి అనుగుణంగా 1989 నియమాలను సవరిస్తూ జి.ఒ.ఎమ్.ఎస్. నెం. 271ని 1-7-2016 తేదిన ఆమోదించింది.

ప్రజల అభిప్రాయం కోరుతూ ముసాయిదా సవరణ నియమాలను తేది 18-6-2016న ప్రభుత్వం వెబ్‌సైట్‌లో ఇంగ్లీషులో వుంచి, 12 రోజుల గడువు తరువాత దానినే నోటిఫై చేస్తూ 1-7-2016 తేదిన జి.ఒ.నెం. 217గా ప్రకటించింది.

ఈ సవరణ నియమాల ద్వారా కొన్ని కీలకమైన మార్పులు జరుగనున్నాయి. కనుక ప్రభుత్వం తెచ్చిన సవరణలు, వాటి ప్రభావాలను గూర్చి తప్పక తెలుసుకోవాలి. 1989 నియమాలకు జి.ఒ.ఎమ్.యస్. నెం. 271 ద్వారా మొత్తం 9 సవరణలు తెచ్చింది. ఆ వరుస క్రమంలో అవేమిటో చూద్దాం.

**1వ సవరణ** (రూల్ 2లో (డి)

1989 నియమాలు 2, క్లాజ్ (డి)లో 'తెలంగాణ ప్రాంతం' అని వున్న ప్రస్తావనను తీసివేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అయినందున ఇక అది అవసరం లేదు.

**2వ సవరణ** (రూల్ 3)

ప్రతి రెవెన్యూ గ్రామానికి భూమి హక్కుల రికార్డును ఫారం నెం. 1లో తయారు చేస్తారు. ఇందులో 24 కాలమ్స్ వుంటాయి. అయితే ఈ 2వ సవరణ ఏం చెపుతుందంటే, భూమి హక్కుల రికార్డును ప్రాథమికంగా ఫారం-1లో తయారు చేసినప్పటికీ, దాని అనంతరం ఫారం 1-బి రూపంలో హక్కులు రికార్డుగా వుంటుంది. 1-బి రికార్డులో 14 కాలమ్స్ వుంటాయి ఇక నుండి ఫారం-1లో రికార్డు నమోదు చేయనవసరం లేదని ఈ 2వ సవరణ యొక్క అర్థం.

**3వ సవరణ** (రూల్ 18, సబ్‌రూల్ (2)లో (1))

ఒక భూమిపై హక్కును పొందిన వ్యక్తి ఆ విషయాన్ని ఫారం VI-A మీ సేవా కేంద్రం ద్వారాగాని లేదా ఆన్‌లైన్ (ఈ సౌకర్యం ఎప్పుడు అందుబాటులోకి వస్తే అప్పటి నుండి) ద్వారా గానీ తాశీల్దారుకు తెలియజేయాలి.

**ప్రతి రెవెన్యూ గ్రామానికి భూమి హక్కుల రికార్డును ఫారం నెం. 1లో తయారు చేస్తారు. ఇందులో 24 కాలమ్స్ వుంటాయి. అయితే ఈ 2వ సవరణ ఏం చెపుతుందంటే, భూమి హక్కుల రికార్డును ప్రాథమికంగా ఫారం-1లో తయారు చేసినప్పటికీ, దాని అనంతరం ఫారం 1-బి రూపంలో హక్కులు రికార్డుగా వుంటుంది. 1-బి రికార్డులో 14 కాలమ్స్ వుంటాయి ఇక నుండి ఫారం-1లో రికార్డు నమోదు చేయనవసరం లేదని ఈ 2వ సవరణ యొక్క అర్థం.**

దీని అర్థం ఏమిటంటే నేరుగా తాశీల్దారును కలిసి ధరఖాస్తు ఇవ్వడం గాక, తప్పనిసరిగా మీ-సేవాలో చలాన కట్టి మాత్రమే అర్జిదారు తన ధరఖాస్తును (మీ సేవా ద్వారా) తాశీల్దారుకు పంపాలి.

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిన వారం రోజులలోగా ఆ సమాచారాన్ని సబ్‌రిజిస్ట్రారు ఫారం VI-B ద్వారా తాశీల్దారుకు పంపించవలసి వుంటుంది. అయితే ఈ సవరణ ప్రకారం సబ్‌రిజిస్ట్రారు తనవద్ద నున్న సమాచారాన్ని ఆన్‌లైన్ ద్వారా తాశీల్దారుకు పంపించవచ్చు.

భూ యాజమాన్య హక్కులకు సంబంధించి తన వద్దకు వచ్చిన సమాచారాన్ని VRO ఫారం V-D ద్వారా తాశీల్దారుకు తెలియపర్చాలి.

**4వ సవరణ** (రూల్ 18, సబ్ సెక్షన్ (3), (సి))
భూమి హక్కులు మార్పిడికి సంబంధించిన అభ్యర్థన రాగానే ముందుగా ముసాయిదా (డ్రాఫ్ట్) సవరణ 1-బిని ఎలక్ట్రానిక్‌గా తయారు చేస్తారు. దీనిపై అభ్యంతరాలను కోరుతూ ఇచ్చే ఫారం VIII కి అనుబంధంగా ఈ ముసాయిదా సవరణ 1బిని జతపరుస్తారు. నిర్దేశించిన గడువులోపల ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకపోతే ఈ ముసాయిదా 1బి దానంతట అదే శాశ్వత రికార్డుగా నమోదైపోతుంది.

ఒకవేళ ముసాయిదా సవరణ 1-బికి భిన్నంగా అధికారి ఉత్తర్వు ఇస్తే, ఆ ప్రకారం ఎలక్ట్రానిక్ హక్కుల రికార్డును సరిచేయాలి. సాధారణంగా అభ్యంతరాలు చెప్పడానికి ప్రజలకు సమాచారం ఇవ్వరు. కనుక ముసాయిదా 1-బిఏ శాశ్వత 1-బిగా, పట్టా హక్కుగా మారే అవకాశం వుంది.

**5వ సవరణ** (రూల్ 19, సబ్‌క్లాజ్ (1))
భూమి రికార్డులలో మార్పులు, చేర్పులపై అభ్యంతరాలను కోరుతూ ఇచ్చే ఫారం VIIIని, ముసాయిదా 1-బిలను ఎలక్ట్రానిక్ రూపంలో తయారుచేయవచ్చు. నమూనా 1-బిని రూపొందించే సందర్భంలో ఈ సవరణ జి.ఓ.కు అనుబంధంగా ఇచ్చిన (ఎన్‌గ్జెజర్‌లో తెల్పిన) విధంగా తాత్కాలిక (నోషనల్) సబ్-డివిజన్ నెంబర్లను ఇవ్వవచ్చును.

**6వ సవరణ** (రూల్ 26)
పట్టాదారు పాసుపుస్తకం మరియు టైటిల్‌డీడ్ ఇక నుండి పట్టాదారు పాసు పుస్తకంతో కూడిన టైటిల్‌డీడ్‌గా మారుతుంది. అంటే ఇక నుండి రెండు పుస్తకాలకు బదులు ఒకే పుస్తకంగా ఉంటుంది. పాసు పుస్తకంతో కూడిన టైటిల్‌డీడ్ ఆధారంగా ఆస్తి అమ్మకాలు చేసుకోవచ్చును.

టైటిల్‌డీడ్‌తో కూడిన పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని తీరాలనే ఆంక్షలేదు. అది హక్కుదారు ఇష్టం. ఆస్థుల లావాదేవీలు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో, ఋణాలు మంజూరు చేసేటప్పుడు పాసు పుస్తకం తప్పనిసరిగా తేవాలని అడగకూడదు. ఇక నుండి రిజిస్ట్రేషన్ శాఖ, బ్యాంకులు ఆన్‌లైన్ సమాచారంపై ఆధారపడి వ్యవహారాలను నిర్వహించాలి.



**భూమి హక్కులు మార్పిడికి సంబంధించిన అభ్యర్థన రాగానే ముందుగా ముసాయిదా (డ్రాఫ్ట్) సవరణ 1-బిని ఎలక్ట్రానిక్‌గా తయారు చేస్తారు. దీనిపై అభ్యంతరాలను కోరుతూ ఇచ్చే ఫారం VIII కి అనుబంధంగా ఈ ముసాయిదా సవరణ 1బిని జతపరుస్తారు. నిర్దేశించిన గడువులోపల ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకపోతే ఈ ముసాయిదా 1బి దానంతట అదే శాశ్వత రికార్డుగా నమోదైపోతుంది.**

**టైటిల్‌డీడ్‌తో కూడిన పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని తీరాలనే ఆంక్షలేదు. అది హక్కుదారు ఇష్టం. ఆస్థుల లావాదేవీలు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో, ఋణాలు మంజూరు చేసేటప్పుడు పాసు పుస్తకం తప్పనిసరిగా తేవాలని అడగకూడదు. ఇక నుండి రిజిస్ట్రేషన్ శాఖ, బ్యాంకులు ఆన్‌లైన్ సమాచారంపై ఆధారపడి వ్యవహారాలను నిర్వహించాలి.**

**ఆలు ఆత్మకూరులో, మొగుడు బోయపల్లెలో, కుండా చట్టీ కుణుత్తూరులో, తలంబ్రాలు తాడిపత్రిలో**

**7వ సవరణ** (రూల్ 27)

తెల్లకాగితంపై జరిగిన అమ్మకాలు, నోటిమాట ద్వారా జరిగిన అమ్మకాలపై కోర్టులు హక్కులను నిర్ధారిస్తూ తీర్పు ఇస్తే, ఆ తీర్పు ఆధారంగా పాసు పుస్తకం కోరినప్పుడు అప్పటికి ఆ ఆస్తికి వున్న మార్కెట్ ధర లేదా స్టాంప్ డ్యూటీలలో ఏది ఎక్కువ వుంటే దాని ప్రకారం నగదు వసూలు చేసి పాసుపుస్తకం ఇవ్వాలి. ఒకవేళ కోర్టులో స్టేంపు డ్యూటీ చెల్లించి, ఆ రశీదును దాఖలు చేస్తే రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రమే స్వీకరించి పాసు పుస్తకం ఇవ్వాలి.

**8వ సవరణ**

డూప్లికేట్ పాసుపుస్తకం పొందుట గూర్చి

**9వ సవరణ**

"సర్వే సెటిల్‌మెంట్స్ మరియు లేండ్ రికార్డ్సు" అనే వాక్యం తొలగింపు అనగా భూమి రికార్డును ఈ శాఖ పరిధి నుండి తొలగించారని అర్థం.

**సవరణ నియమాల ఉద్దేశ్యం :** పైన ప్రస్తావించిన సవరణలను పరిశీలిస్తే, ఎలక్ట్రానిక్ భూమి రికార్డులకు చట్టబద్ధ కల్పించడం, భూమిపై సర్వే నిర్వహించి సర్వే పటం (Map)లో ఎలాంటి మార్పులు చేయనవసరం లేకుండానే నోషనల్ (తాత్కాలిక) సబ్ డివిజన్ నెంబర్లతో పాసు పుస్తకాలు ఇవ్వడం ప్రభుత్వం ఉద్దేశ్యంగా కన్పిస్తుంది.

**జి.ఓ.కు ఇచ్చిన అనుబంధం :**

**తాత్కాలిక సబ్-డివిజన్ నెంబర్లతో ఖాతా (పట్టా) నెంబర్లు :**

జి.ఓ.నెం. 271కు 12 పేజీల అనుబంధం లేదా ఎనగ్జెజరును ప్రభుత్వం జతపరిచింది. ఇందులో

1. ఫారం-14 పట్టాదారు పాసుపుస్తకంతో కూడిన హక్కు పత్రం నమూనా.
2. ఫారం-7 (డి) తాశీల్దారుకు సంబంధిత గ్రామ వి.ఆర్.ఓ. అందజేయవలసిన సమాచార నమూనా (ఇంగ్లీషు / తెలుగు)
3. ఫారం-8, హక్కుల రికార్డును సవరించే ముందు, అభ్యంతరాలు వుంటే తెలియజేసుకోవడానికి తాశీల్దారు ఇచ్చే ప్రకటన నమూనా.
4. తాశీల్దారు ఇచ్చే ఉత్తర్వుల నమూనాలు ఈ అనుబంధంలో వున్నాయి. వీటితో బాటు తాత్కాలిక (నోషనల్) సబ్-డివిజన్ నెంబరును, ఏ విధంగా ఇవ్వాలో వివరిస్తూ కొన్ని ఊహాత్మక నమూనాలను కూడా ఇచ్చారు. ముందుగా అదేమిటో చూద్దాం.

**1వ దృశ్యం :** ఇలా వూహించండి, ఇద్దరు పట్టాదారులు సర్వే నెం. 14-1, 14-2 అనే రెండు విడివిడి సబ్‌డివిజన్ నెంబర్లు కలిగి ఉన్నారు. అందులో 14-1లో వున్న మొత్తం భూమిని మరొక కొత్త పట్టాదారుకు అమ్మివేస్తే, ఈ సర్వే నెం. 14-1 కొత్త పట్టాదారుకు ఇవ్వాలి.

| |
|---|
| 14-1 |
| 14-2 |

**2వ దృశ్యం :** సర్వే నెం. 14-1లో వున్న విస్తీర్ణంలో కొంతభూమిని మాత్రమే పట్టాదారు కొత్త పట్టాదారుకు అమ్మాడు. అప్పుడు అమ్మగా మిగిలిన భూమికి 14-1ఏ అని కొనుగోలు చేసిన కొత్త పట్టాదారుకు 14-1బి అని నెంబర్లు ఇవ్వాలి.



తెల్లకాగితంపై జరిగిన అమ్మకాలు, నోటిమాట ద్వారా జరిగిన అమ్మకాలపై కోర్టులు హక్కులను నిర్ధారిస్తూ తీర్పు ఇస్తే, ఆ తీర్పు ఆధారంగా పాసు పుస్తకం కోరినప్పుడు అప్పటికి ఆ ఆస్తికి వున్న మార్కెట్ ధర లేదా స్టాంప్ డ్యూటీలలో ఏది ఎక్కువ వుంటే దాని ప్రకారం నగదు వసూలు చేసి పాసుపుస్తకం ఇవ్వాలి. ఒకవేళ కోర్టులో స్టేంపు డ్యూటీ చెల్లించి, ఆ రశీదును దాఖలు చేస్తే రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రమే స్వీకరించి పాసు పుస్తకం ఇవ్వాలి.

సవరణలను పరిశీలిస్తే, ఎలక్ట్రానిక్ భూమి రికార్డులకు చట్టబద్ధ కల్పించడం, భూమిపై సర్వే నిర్వహించి సర్వే పటం (ఖబీచీ)లో ఎలాంటి మార్పులు చేయనవసరం లేకుండానే నోషనల్ (తాత్కాలిక) సబ్ డివిజన్ నెంబర్లతో పాసు పుస్తకాలు ఇవ్వడం ప్రభుత్వం ఉద్దేశ్యంగా కన్పిస్తుంది.

| | |
|---|---|
| 14-1ఎ | 14-1బి |
| 14-2 | |

**3వ దృశ్యం :** ఈ క్రింద తెల్పినట్లుగా సర్వే / సబ్ డివిజన్ నెంబరు 14-1లో ఐదుగురు (5) పట్టాదార్లు ఈ క్రింది విధంగా వున్నారు.

| సర్వే నెం. సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణం | ఖాతా నెంబరు | ఖాతాదారు | విస్తీర్ణం |
|---|---|---|---|---|
| 14-1 | 5-00 | 5801 | సుబ్బారావు | 1-00 |
| | | 5802 | శేషగిరి | 1-50 |
| | | 5803 | సుబ్బారెడ్డి | 1-00 |
| | | 5804 | వెంకటరావు | 0-50 |
| | | 5805 | అన్నపూర్ణ | 1-00 |

3.1. 5801కి చెందిన పట్టాదారు తన విస్తీర్ణం 1 ఎకరాను గోపాలరావు అనే వ్యక్తికి అమ్మేసాడు, ఇప్పుడు కొత్త పట్టాదారుకు (అతని పట్టా 5901 అనుకోండి) 14-1ఎ అనే నెంబరు ఇవ్వాలి. మిగిలిన వారు 14-1గా కొనసాగుతారు. అంతేగాని మిగిలిన పట్టాదారుకు తాత్కాలిక నెంబర్లు ఇవ్వనవసరం లేదు.

| సర్వే నెం. సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణం | ఖాతా నెంబరు | ఖాతాదారు | విస్తీర్ణం |
|---|---|---|---|---|
| 14-1ఎ | | 5901 | గోపాలరావు | 1-00 |
| | 5-00 | 5802 | శేషాద్రి | 1-50 |
| | | 5803 | సుబ్బారెడ్డి | 1-00 |
| | | 5804 | వెంకటరావు | 0-50 |
| | | 5805 | అన్నపూర్ణ | 1-00 |

| |
|---|
| 14-1ఎ |
| 14-2 |

3.11 5803 పట్టాదారు (సుబ్బారెడ్డి) తనకున్న 1-00 ఎకరా భూమిలో 0-50 సెంట్లు కృష్ణారావు అనే వ్యక్తికి అమ్మేసాడు. ఈ కొత్త పట్టాదారు పట్టా సంఖ్య 5902 అనుకుందాం, ఇప్పుడు ఈ ఇరువురుకీ 14-1బి 14-సి అనే తాత్కాలిక నెంబర్లు ఇవ్వాలి.

| సర్వే నెం. సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణం | ఖాతా నెంబరు | ఖాతాదారు | విస్తీర్ణం |
|---|---|---|---|---|
| 14-1ఎ | | 5901 | గోపాలరావు | 1-00 |
| 14-1బి | | 5803 | సుబ్బారెడ్డి | 0-50 |
| 14-1సి | | 5902 | కృష్ణారావు | 0-50 |
| 14-1 | 5-00 | 5802 | శేషాద్రి | 1-50 |
| | | 5804 | వెంకటరావు | 0-50 |
| | | 5805 | అన్నపూర్ణ | 1-00 |

| | | |
|---|---|---|
| 14-1ఎ | 14-1బి | 14-సి |
| 14-1 | | |

**ఏటవతల చెట్టుంది, ఏ కాయ కాయకుంటే ఆ కాయ కాయు? (కుమ్మరిసారె)**

ఇదే పద్ధతిలో అమ్మకం జరిగిన భాగం నుండి తాత్కాలిక కొత్త సర్వే / సబ్ డివిజన్ నెంబర్లను ఎలా ఇచ్చుకుంటూ పోవచ్చునో జి.ఓ. వివరించింది.

**ఇదంతా ఎందుకు?**

ఈ మొత్తం ప్రక్రియ నుండి ప్రభుత్వం ఏమి ఆశిస్తున్నది, ఏమిటి దాని ఉద్దేశ్యం? పైన ఇచ్చిన దృశ్యాలలో మూడవదాన్ని విశ్లేషిద్దాం.

సర్వే నెం. 14-1లో మొత్తం 5 ఎకరాలు వుండగా అందులో 5801 నుండి 5805 వరకు నెంబర్లు గల 5 ఖాతా (పట్టా) నెంబర్లు వున్నట్లుగా జి.ఓ. చెపుతుంది. అదెలా సాధ్యం? సర్వే నెం. 14-1లో 5-00 ఎకరాలలో 5 ఖాతా నెంబర్లు ఏర్పడాలంటే ఆ ప్రాప్తికి 14-1 ముందుగా విభజన జరిగి, ఐదు సబ్-డివిజన్ నెంబర్లు ఏర్పడాలి కదా?!

ఒక కొత్త పట్టా (ఖాతా) సంఖ్యను ఇవ్వాలంటే భూమిపై సర్వేని నిర్వహించి ఆ కొలతలను ఆ సర్వే నెంబరు పటం (స్కెచ్)లో చూపించాలి. ఆవిధంగా విభజితమైన భాగానికి కొత్త సబ్-డివిజన్ నెంబరు ఇవ్వాలి. అంటే సర్వే చేసి, సబ్ డివిజన్ పని పూర్తి చేసి, పటం (స్కెచ్ / మేప్)లో మార్పు జరిగే వరకు కొత్త ఖాతా లేదా పట్టానెంబరు రాదు / రాకూడదు.

ఒక రెండు ఉదాహరణలు చూద్దాం. విశాఖజిల్లా, నక్కపల్లి మండలం, వేంపాడు గ్రామంలో ప్రభుత్వం పి.సి.పి.ఐ.ఆర్. కోసం భూములు సేకరిస్తుంది. స్థానిక అధికార పార్టీ నాయకులు, భూమాఫియా, రెవిన్యూ అధికారులతో కలసి రాత్రికి రాత్రి కొండపోరంబోకు భూమి 48 ఎకరాలకు 10,328 నుండి 10,359 వరకు గల తాత్కాలిక ఖాతా (పట్టా) నెంబర్లతో ఒకే సబ్ డివిజన్ నెంబరు (375/3)తో 'అతుకుబడి' పట్టాలు (అనగా డికెటి / డి-ఫారం) పట్టాలు వెబ్‌లేండ్ 1-బితో సృష్టించగలిగారు. డి-పట్టాకి ఎకరాకి 12 లక్షలు ఇస్తామని ప్రభుత్వం అంటుంది అంటే 5,76,00,000 రూ॥లు కొట్టేయడానికి ఈ స్కెచ్ వేసారు.

అదే గ్రామం సర్వే నెం. 375/2, 200/00 ఎకరాల భూమి ఒక వ్యక్తి పేరున తాత్కాలిక పట్టా నెం. 10327 'అతుకుబడి' పట్టాగా వెబ్‌లేండ్ చూపిస్తుంది. డి-పట్టాలో ఎక్కువలో ఎక్కువ ఇచ్చేది 5 ఎకరాలు. మరి 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఎక్కడ నుండి వచ్చింది. దీనివలన ఖాత (పట్టా) సంఖ్యలు విపరీతంగా పెరిగిపోవడంతో పాటు మన భూవిస్తీర్ణం కూడా (సాగి) పెరిగిపోతుంది.

భూమిపైన జరగవలసిన సర్వే పనిని తప్పించి, కంప్యూటరు ముందు కూర్చొని తాత్కాలిక సర్వే/సబ్ డివిజన్ నెంబర్లతో కొత్త ఖాతాలను సృష్టించుకుంటూపోతే అది భవిష్యత్తులో తీవ్ర అనర్థాలకు, అశాంతికి, సంక్షోభానికి దారి తీస్తుంది. గద్దెనెక్కిన పెద్దలకు అసలు ఏమైనా అర్థమౌతుందా?

**పి.యస్. అజయ్ కుమార్**
సెల్ : 99898 30711
Email : psajay123@gmail.com

**ఒక కొత్త పట్టా (ఖాతా) సంఖ్యను ఇవ్వాలంటే భూమిపై సర్వేని నిర్వహించి ఆ కొలతలను ఆ సర్వే నెంబరు పటం (స్కెచ్)లో చూపించాలి. ఆవిధంగా విభజితమైన భాగానికి కొత్త సబ్-డివిజన్ నెంబరు ఇవ్వాలి. అంటే సర్వే చేసి, సబ్ డివిజన్ పని పూర్తి చేసి, పటం (స్కెచ్ / మేప్)లో మార్పు జరిగే వరకు కొత్త ఖాతా లేదా పట్టానెంబరు రాదు / రాకూడదు.**

**భూమిపైన జరగవలసిన సర్వే పనిని తప్పించి, కంప్యూటరు ముందు కూర్చొని తాత్కాలిక సర్వే/సబ్ డివిజన్ నెంబర్లతో కొత్త ఖాతాలను సృష్టించుకుంటూపోతే అది భవిష్యత్తులో తీవ్ర అనర్థాలకు, అశాంతికి, సంక్షోభానికి దారి తీస్తుంది. గద్దెనెక్కిన పెద్దలకు అసలు ఏమైనా అర్థమౌతుందా?**



## అటవీ హక్కుల చట్టం అమలు కొరకు ప్రభుత్వానికి లేఖ

(భారత ఇంధన వనరుల శాఖ కార్యదర్శిగా పదవీ విరమణ చేసిన ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ ఇ.ఎ.ఎస్. శర్మగారు, అటవీ హక్కుల చట్టం, 2006ను రాష్ట్రంలో నిలబద్ధతతో అమలు చేసి, చట్ట స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వ్రాసిన లేఖకు తెలుగు అనువాదము)

**ప్రధాన కార్యదర్శి,** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి,

**విషయం :** అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఎ.) గా పిలువబడే షెడ్యూల్డ్ తెగల, ఇతర సంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 అమలు గురించి...

ఎక్కువ మందిచే అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఎ.) గా పిలువబడే షెడ్యూల్డ్ తెగల మరియు ఇతర సంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 తేది 18-12-2006న కేంద్ర ప్రభుత్వం చేసిన కీలకమైన చట్టం. సక్రమంగా అమలైతే, రాష్ట్రంలోని వేల మంది ఆదివాసీలు ఇతర సంప్రదాయ అటవీ నివాసులకు మేలు కలుగుతుంది.

కీర్తిశేషులు శ్రీ ఎస్.ఆర్. శంకరన్ నేతృత్వంలో ఉన్నత స్థాయి సంఘం అనేక కోణాల్లో విస్తృతంగా చర్చలు మరియు పరిశీలనలన జరిపి ఈ చట్టం రూపొందించింది. అటవీ చట్టాలలోనే మైలురాయిగా చెప్పదగిన ఈ చట్టంలో ఆయన ముద్రను చాలా స్పష్టంగా చూడవచ్చు. ఈ ఎఫ్.ఆర్.ఎ., అటవీ భూమిపై వ్యక్తులకు, అలాగే సమూహానికీ (కమ్యూనిటీ) ఇద్దరికీ పట్టాలు మంజూరు చేస్తుంది. 'పెసా' (PESA) లేక పంచాయితీ (షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరణ) చట్టం, 1996 ప్రకారం, వ్యక్తిగత మరియు కమ్యూనిటీల అటవీ హక్కుల నిర్ణయంలో ఒక రాజ్యాంగబద్ధమైన వ్యవస్థగా గ్రామసభ పాత్ర ఎంతో కీలకమైంది. ఈ రాష్ట్రంలో అటవీ సరిహద్దులను (ఇంటర్ఫేస్) కలిగిన గ్రామ పంచాయితీలు 2447 వరకు ఉన్నాయి.

**'పెసా' (PESA) లేక పంచాయితీ (షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరణ) చట్టం, 1996 ప్రకారం, వ్యక్తిగత మరియు కమ్యూనిటీల అటవీ హక్కుల నిర్ణయంలో ఒక రాజ్యాంగబద్ధమైన వ్యవస్థగా గ్రామసభ పాత్ర ఎంతో కీలకమైంది. ఈ రాష్ట్రంలో అటవీ సరిహద్దులను (ఇంటర్ఫేస్) కలిగిన గ్రామ పంచాయితీలు 2447 వరకు ఉన్నాయి.**

ఒక దశాబ్దం క్రితమే జారీ చేయబడిన, ఈ చట్టం క్రింద వ్యక్తిగత పట్టాల కొరకు 1,50,488 ధరఖాస్తులు (క్లెయిమ్స్) చేసుకోగా, ఇప్పటి వరకూ 77,500 మందికి మాత్రమే పట్టాలు మంజూరయ్యాయి. అంటే తిరస్కరణ రేటు 48%కి పైనే వుంది, నిజానికి ఇది చాలా ఎక్కువ. ఇందుకు, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ 14-7-2016 నాటి సమీక్షా సమావేశ మినిట్స్ (నివేదిక) సాక్ష్యం. మీ పరిశీలన కొరకు ఈ మినిట్స్ నకలును జత పరచడమైంది. ఎఫ్.ఆర్.ఎ. క్రింద జారీ చేయబడే "కమ్యూనిటీ పట్టా" భావన ఎంతో ప్రత్యేకమైంది. ఆ కమ్యూనిటీని అక్కడి కొండలు, చెరువులు ఇతర ఉమ్మడి అటవీ వనరులకు ఒక వాటాదారుని (స్టిక్-హోల్డర్)గా ఇది గుర్తిస్తుంది.

తెల్లవార్లూ సరసాలాడినా గొల్లవాడే పుట్టే

ఎఫ్.ఆర్.ఎ. అమలు యంత్రాంగంలోని అధికారులు ఈ “కమ్యూనిటీ పట్టా” భావనను విస్తృత పరిధిలో అర్థం చేసుకొని అభినందించడంగానీ లేక అటవీ నివాసులైన గిరిజనులు మరియు ఇతర బలహీన వర్గాల సాగుదార్లకు దీన్ని బాగా ప్రచారం చేయడం కోసంగానీ ఎటువంటి కృషి చేయలేదు. ఫలితంగా, లబ్దిదారుల నుండి ఇంతవరకు 4,410 క్లైమ్స్ (ధరఖాస్తులు) మాత్రమే వచ్చాయి, ఇందులోనూ కేవలం 1,216 క్లైమ్స్ మాత్రమే పరిష్కారం అయ్యాయి. ఈ విషయంలో కూడా ప్రగతి చాలా అసంతృప్తికరంగానే వుంది. 4-11-2015 తేదిన జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో దీనిపై చర్చించారు. ఆ మినిట్స్ కాపీని కూడా జత చేస్తున్నాను. అటవీ నివాసులు వాస్తవంగా సాగుచేస్తున్న భూమిని పరిగణలోనికి తీసుకోకుండా తమకు ఇష్టం వచ్చినట్లు వ్యక్తిగత పట్టాలు మంజూరు చేస్తున్నారు.

సర్వేయర్లు గ్రామస్తుల సమక్షంలో ఒక పారదర్శక పద్దతిలో సర్వేలను నిర్వహించి వుంటే, ఈ విధమైన వ్యత్యాసాలు సంభవించి వుండేవి కావు. ఎఫ్.ఆర్.ఎ. అమలు విషయంలో రెవెన్యూ అధికారుల నుండి ఎదురవుతున్న ఒక ముఖ్య సమస్య ఏమిటంటే, ఈ చట్టంపైన అసలు ముందు వారికే సరిపడినంత అవగాహన లేకపోవడం మరియు అటవీ భూములపైన తమ ఆధిపత్యాన్ని వదులుకొని, ఈ చట్టంలో భావించినట్లుగా వారి స్థానంలో గ్రామ సభలను అనుమతించి, అవి చెప్పినట్లుగా నడుచుకోవడానికి అటవీ అధికారులు విముఖత కలిగి వుండడం. ప్రత్యేకించి కమ్యూనిటీ పట్టాల విషయానికి వస్తే, ఈ అటవీ అధికారులు, ఎఫ్.ఆర్.ఎ.ను పూర్తిగా అమలు చేయడానికి బదులు తమ సొంత పథకమైన వన సంరక్షణ సమితులను (VSSs) కొనసాగించడానికి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నారు.

ఎఫ్.ఆర్.ఎ.కి సంబంధించినంత వరకూ, గ్రామ సభ ప్రాథమిక యంత్రాంగం, అటవీ అధికారులు ఈ భావనను ఖచ్చితంగా గుర్తెరిగి వుండాలి. ఎఫ్.ఆర్.ఎ. (FRA) నేపథ్యంలో వి.ఎస్.ఎస్.లు తమ ప్రాముఖ్యతను కోల్పోయాయని ఖచ్చితంగా తెలుసుకోవాలి. పైన పేర్కొన్న 4-11-2015 నాటి రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశ నివేదిక (మినిట్స్) ప్రభుత్వం జోక్యం చేసుకోవలసిన సమస్యల జాబితాను, అలాగే ఈ సమస్యల పరిష్కారానికి తక్షణం చేపట్టాల్సిన కార్యాచరణను నిర్దేశించింది. ఈ సందర్భంగా, 26-11-2013 తేదిన విశాఖపట్నంలో నాతో సహా, ప్రొ. వర్జీనియస్ కాకా, శ్రీమతి మేథా పాట్కర్ మరియు అశోక్ టంకశాల అంతా కలసి నిర్వహించిన “ప్రజా కోర్టు” (పబ్లిక్ హియరింగ్) విచారణాంశాలను (ప్రొసీడింగ్స్) మీ దృష్టికి తేవాలని ఆ ప్రొసీడింగ్స్‌ను జత చేశాను.

ఈ పబ్లిక్ హియరింగ్ సమయంలో ఒక విషయం మిమ్మల్ని తీవ్రమైన ఆందోళనకు గురి చేసింది, అది ఏమిటంటే - పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు ఆదివాసీలు వ్యక్తిగత పట్టాల కోసం చేసిన క్లైమ్స్‌ను మీ భూములు ఆ రిజర్వాయర్ క్రింద ముంపుకు గురికాబోతున్న కారణంగా ఈ పట్టాలకు మీరు అర్హులుకారని కావాలనే తిరస్కరించారు. అధికారులు చివరకు ఈ చట్ట స్ఫూర్తినే పూర్తిగా విస్మరించారని స్పష్టమౌతుంది. ఆదివాసీలకు సంబంధించిన ఇటువంటి అత్యంత కీలమైన అంశాలలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నిష్క్రియాత్మక ఉదాసీనతను ప్రదర్శించడం పట్ల ఎవరికైనా తీవ్ర ఆవేదన కలుగుతుంది. రేపు నేను విశాఖపట్నంలో ఒక భారీ సంఖ్యలో ఆదివాసీలను కలువబోతున్నాను. వారంతా కోస్తా జిల్లాలోని ఏజన్సీ ప్రాంతాల నుండి వస్తున్నవారు. వారిలో ఎక్కువ మంది ఖచ్చితంగా నేను పైన పేర్కొన్న అంశాలపైనే తమ గొంతు వినిపిస్తారని భావిస్తున్నాను. మీరు రాష్ట్ర స్థాయిలో పరిస్థితి సమీక్షించి, ఎఫ్.ఆర్.ఎ. సత్వర మరియు సమర్థవంతమైన అమలుకు పూర్తి హామీ ఇవ్వగలిగే నిర్ణయాలను తీసుకోవాలనేది నా సలహా మరియు ఆకాంక్ష. ఇదే మనం స్వర్గీయ శ్రీ ఎస్.ఆర్. శంకరన్ గారికి అర్పించే గొప్ప నివాళిగా నేను భావిస్తాను.

**ఇ.ఎ.ఎస్. శర్మ**
విశాఖపట్నం - 2

**ఎఫ్.ఆర్.ఎ. అమలు విషయంలో రెవెన్యూ అధికారుల నుండి ఎదురవుతున్న ఒక ముఖ్య సమస్య ఏమిటంటే, ఈ చట్టంపైన అసలు ముందు వారికే సరిపడినంత అవగాహన లేకపోవడం మరియు అటవీ భూములపైన తమ ఆధిపత్యాన్ని వదులుకొని, ఈ చట్టంలో భావించినట్లుగా వారి స్థానంలో గ్రామ సభలను అనుమతించి, అవి చెప్పినట్లుగా నడుచుకోవడానికి అటవీ అధికారులు విముఖత కలిగి వుండడం.**

**పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు ఆదివాసీలు వ్యక్తిగత పట్టాల కోసం చేసిన క్లైమ్స్‌ను మీ భూములు ఆ రిజర్వాయర్ క్రింద ముంపుకు గురికాబోతున్న కారణంగా ఈ పట్టాలకు మీరు అర్హులుకారని కావాలనే తిరస్కరించారు. అధికారులు చివరకు ఈ చట్ట స్ఫూర్తినే పూర్తిగా విస్మరించారని స్పష్టమౌతుంది.**




## ఆన్-లైన్ భూమి రికార్డులు-వ్యవసాయదార్ల హక్కులపై న్యాయ సదస్సు

***ప్రభుత్వ ఆన్-లైన్ భూమి రికార్డుల కార్యక్రమం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై విశాఖపట్నంలో జరిగిన ఒక ప్రజా సదస్సుకు న్యాయ మూర్తులుగా వ్యవహరించిన ఐదుగురు ప్రముఖులు :*** 1. శ్రీ ఇ.ఎ.ఎస్. శర్మ, విశ్రాంత ఐ.ఎ.ఎస్., మాజీ కార్యదర్శి భారత ప్రభుత్వం 2. శ్రీ టి. గోపాలరావు, విశ్రాంత ఐ.ఎ.ఎస్, మాజీ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 3. శ్రీమతి ఛాయారతన్, విశ్రాంత ఐ.ఎ.ఎస్. మాజీకార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 4. శ్రీ సి.హెచ్. రవికుమార్, హైకోర్ట్ న్యాయవాది, 5. శ్రీ బి. రామకృష్ణరాజు, జాతీయ కార్యదర్శి ప్రజా ఉద్యమాల జాతీయవేదిక కలసి ఆయా సమస్యలపై ప్రభుత్వానికి సమర్పించిన నివేదికకు ఇది తెలుగు అనువాదము.

**భూమి సొంతదారులు / యజమానులు సంబంధిత లాండ్ రికార్డును కలిగివుండడమనేదాన్ని ఐచ్ఛికం చేయడం, అలాగే హక్కు పత్రాలు (టైటిల్ డీడ్) మరియు పాసుపుస్తకాలు వేరువేరుగా రెండు డాక్యుమెంట్స్‌ను కలిగివుండడానికి బదులుగా వాటి స్థానంలో ఇకపై ఒకే ఒక డాక్యుమెంటు (టైటిల్ డీడ్-కమ్-పాస్ బుక్)ను కలిగివుండే పద్ధతిని ఏర్పాటు చేయడం ఈ చట్టం మరియు నియమాలలోని ప్రధాన అంశం.**

**పరిచయం :** ఎ.పి. భూమి హక్కులు మరియు పట్టాదారు పాసుపుస్తకాల చట్టం, 1971 నకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యాక్ట్ 10 ఆఫ్ 2016 ద్వారా ఒక సవరణను తీసుకొచ్చింది. దీన్ని అధికారికంగా ఏప్రిల్ 19, 2016 తేదీన ప్రకటించింది. (జి.ఒ.ఎంఎస్ నం. 271, తేదీ 01.07.2016). భూమి సొంతదారులు / యజమానులు సంబంధిత లాండ్ రికార్డును కలిగివుండడమనేదాన్ని ఐచ్ఛికం చేయడం, అలాగే హక్కు పత్రాలు (టైటిల్ డీడ్) మరియు పాసుపుస్తకాలు వేరువేరుగా రెండు డాక్యుమెంట్స్‌ను కలిగివుండడానికి బదులుగా వాటి స్థానంలో ఇకపై ఒకే ఒక డాక్యుమెంటు (టైటిల్ డీడ్-కమ్-పాస్ బుక్)ను కలిగివుండే పద్ధతిని ఏర్పాటు చేయడం ఈ చట్టం మరియు నియమాలలోని ప్రధాన అంశం. ఫలితంగా బ్యాంకులు ప్రత్యేకించి రైతులను వారి పత్రాలను చూపించమని ఇబ్బంది పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఎలక్ట్రానిక్ రూపంలో పొందుపరచిన ఈ రెవిన్యూ రికార్డులను పరిశీలించి, ఋణాలను మంజూరు చేయగలుగుతాయని, అదేవిధంగా రిజిస్ట్రేషన్ అధికారులను కూడా ఈ ఎలక్ట్రానిక్ రికార్డులపై ఆధారపడి ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని కోరవచ్చుననేది దీని ఉద్దేశ్యం.

అందువల్లే 2014 సెప్టెంబర్ నుండి రాష్ట్ర ప్రభుత్వం పట్టాదారు పాసు పుస్తకాలను జారీచేయడం ఆపేసి, దాని స్థానంలో 'మీ సేవ' ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో 'ఇ' పాస్ బుక్స్‌ను జారీ చేస్తుంది. ఈ వెబ్ ల్యాండ్ సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖ మరియు బ్యాంకులకు కూడా అనుసంధానం చేసింది. భూమికి సంబంధించినంత వరకు పూర్తిగా ఎలక్ట్రానిక్ యుగానికి మారిపోవాలని ప్రభుత్వం భావించి, భూమి రికార్డుల మొత్తాన్ని కంప్యూటర్లలోనికి ఎక్కించి, ఆ వివరాలను మీ-భూమి అనే వెబ్‌సైట్‌లో ప్రజలందరికీ అందుబాటులో వుంచింది.

**ఐదుగురు ఒక వరుసన పొడుకునే అందమైన గృహం? (బూటు)**

అలాగే భూముల వివరాలను కంప్యూటర్లలోనికి ఎక్కించేటప్పుడు తప్పులు / అవకతవకలు ఏమైనా జరిగితే ఆయా భూముల యజమానులు/రైతుల నుండి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వాటిని సరిచేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం “మీ ఇంటికి–మీ భూమి” అనే కార్యక్రమాన్ని ఇప్పటికి రెండుసార్లు నిర్వహించింది. ఎలక్ట్రానిక్ ల్యాండ్ రికార్డుల నమోదులో దొర్లిన తప్పులు లేక దీనికి సంబందించిన సమస్యలన్నీ ఈ కార్యక్రమం ద్వారా పూర్తిగా సమసిపోతాయని, తద్వారా ప్రజలు తమ తమ భూమి వివరాలను ఆన్–లైన్‌లో చాలా సులువుగా తెలుసుకో గలుగుతారని ప్రభుత్వం భావించింది. అందుకే ప్రభుత్వం దీన్ని ‘సుపరిపాలన’ దిశగా వేసిన ఒక గొప్ప ముందడుగుగా కూడా అభివర్ణించింది. అయితే క్షేత్ర స్థాయిలో చూస్తే వాస్తవ పరిస్థితి దీనికి పూర్తి భిన్నంగా కన్పిస్తుంది.

ఈ ఆన్ లైన్ వ్యవస్థ పైకి మెరిసే మేడిపండులా కనిపిస్తూ, పరిపాలనా వైఫల్యానికి ఒక నిదర్శంగా మారడమే కాదు, నిజమైన సాగుదారులు మరియు భూమి యజమానులకు ఒక గుదిబండలా తయారై, వారికి తీవ్రమైన మనోవేదనను, అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అలాగే వారి ఆస్థికి సరిదిద్దలేని ఒక పెద్ద ప్రమాదంగా కూడా ఇది పరిణమించింది. ప్రాథమిక నివేదికలను బట్టి చూస్తే, ఈ వ్యవస్థ ఆధారంగా అనేక రకాల ముఠాలు (సిండికేట్స్) రెవిన్యూశాఖలో పనిచేసే మండల ప్రాంతీయ మరియు జిల్లా స్థాయిల్లోని అవినీతి అధికారులతో కుమ్మక్కై ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నట్లు, తమ ఇష్టానుసారం రికార్డులను తారుమారు చేస్తున్నట్లు తెలుస్తుంది. నిజానికి ఇది సామాన్య ప్రజలకు కాకుండా, అవినీతి ముఠాలు, లంచగొండి అధికారులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి ఒక సులభ మార్గమైంది. కాబట్టి, ప్రభుత్వం తక్షణం క్షేత్ర స్థాయి వాస్తవాలను తెలుసుకొని, భూమి రికార్డుల నమోదులో జరుగుతున్న అక్రమాలను సమూలంగా నివారించగలిగే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం తద్వారా రైతులు, భూమి యజమానులలో ఒక విశ్వాసాన్ని మరియు భద్రతను తిరిగి నెలకొల్పడం ఎంతైనా అవసరం మరియు చాలా కీలకం కూడా.

ఈ ఆన్ లైన్ వ్యవస్థ పైకి మెరిసే మేడిపండులా కనిపిస్తూ, పరిపాలనా వైఫల్యానికి ఒక నిదర్శంగా మారడమే కాదు, నిజమైన సాగుదారులు మరియు భూమి యజమానులకు ఒక గుదిబండలా తయారై, వారికి తీవ్రమైన మనోవేదనను, అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అలాగే వారి ఆస్థికి సరిదిద్దలేని ఒక పెద్ద ప్రమాదంగా కూడా ఇది పరిణమించింది.



భూమి రికార్డులు మరియు వాటి నిర్వహణ విషయంలో 2005 సంవత్సరంలో కోనేరు రంగారావు కమిటీ చేసిన కొన్ని సిఫార్సులను ఇక్కడ గుర్తుంచుకోవడం కూడా చాలా ముఖ్యం. వీటిలో రెవిన్యూశాఖ, సర్వే అండ్ సెటిల్మెంట్ మరియు రిజిస్ట్రేషన్ శాఖల మధ్య పూర్తి సమన్వయం లేక విలీనంతో ఒక సరిక్రొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న సిఫార్సు చాలా ముఖ్యమైనది. దీని వల్ల భూమి రికార్డుల నిర్వహణ మొత్తం ఒకే శాఖ ఆధీనంలోనికి రావడం వల్ల అది సమర్ధవంతం అవుతుంది. కమిటీ చేసిన మరొక కీలక సూచన, రెవిన్యూ రికార్డులలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు క్రమంతప్పక ఆధునికరించే ఒక వ్యవస్థను రూపొందించడం మరియు సర్వే సబ్ డివిజన్లు, ఎఫ్.ఎమ్.బి. లన్నిటిని ఆధునీకరించడం, డిజిటలైజేషన్ చేయడం. ఈ సిఫార్సులేవీ ఈనాటి వరకూ పూర్తిగా అమలు కాలేదు. ఆ కమిటీ నివేదికలో పేర్కొన్న సమస్యలన్నీ ఇప్పటికీ అలాగే వున్నాయి, ఏవీ పరిష్కారం కాలేదు.

భూమి రికార్డులు మరియు వాటి నిర్వహణ విషయంలో 2005 సంవత్సరంలో కోనేరు రంగారావు కమిటీ చేసిన కొన్ని సిఫార్సులను ఇక్కడ గుర్తుంచుకోవడం కూడా చాలా ముఖ్యం. వీటిలో రెవిన్యూశాఖ, సర్వే అండ్ సెటిల్మెంట్ మరియు రిజిస్ట్రేషన్ శాఖల మధ్య పూర్తి సమన్వయం లేక విలీనంతో ఒక సరిక్రొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న సిఫార్సు చాలా ముఖ్యమైనది.

**ప్రస్తుత సదస్సు ఏర్పాటు మరియు ఇతర ప్రయత్నాలు :**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ (ఎ.పి.వి.వి.యు) గత రెండు దశాబ్దాలకు పైబడి విశాఖ జిల్లాలో పని చేస్తూ వుంది. ఇది ప్రధానంగా భూమి హక్కులు మరియు ఉపాధి, వేతన సమస్యలపై పనిచేస్తుంది. ఈ క్రమంలో ఆదివాసీలు, షెడ్యూల్డ్ కులాలు మరియు ఇతర వెనుకబడిన తరగతుల ప్రజలతో దీనికి గల విస్తృత సంబందాల రీత్యా ఎంతో మంది బాధితులు ఈ రెవిన్యూ రికార్డుల నమోదులో దొర్లుతున్న తీవ్రమైన అవకతవకలు, తప్పుడు లెక్కలు, ముఖ్యంగా ఆన్–లైన్‌లో ‘పహాణి’, 1బి రికార్డులు మొదలైన వాటిలో లోపాల గురించి ఎన్నో ఫిర్యాదులు, సమస్యలను గత యేడాది కాలంగా యూనియన్ దృష్టికి తెస్తూనే వున్నారు. ఎ.పి.వి.వి.యు వివిధ వ్యక్తిగత సమస్యలకు స్పందిస్తూ, ప్రజలు ఎప్పటికప్పుడు ఈ సమస్యలను ‘మీ ఇంటికి



మీ భూమి' వంటి కార్యక్రమాలు, అదేవిధంగా స్థానిక రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళే విధంగా వారికి సహకరిస్తుంది. అయితే ప్రజల ఫిర్యాదులు తగ్గడానికి బదులుగా రోజు రోజుకు పెరిగిపోతున్నాయే తప్పా అవి అంతమయ్యే లేక కనీసం తగ్గే దాఖలాలు కూడా ఎక్కడా కనిపించడం లేదు. దాంతో యూనియన్ సమస్య తీవ్రతను అర్థం చేసుకోవడమే కాకుండా దీని పరిష్కారానికి మూల కారణాలను మరింత లోతుగా తెలుసుకోవలసిన మరియు విధాన స్థాయిలో జోక్యం చేసుకోవలసిన అవసరాన్ని కూడా గుర్తించింది. ఫలితంగా ఈ సంఘం, రైతు స్వరాజ్య వేదిక, నాట్వాన్ సంఘం, ఎ.పి. ఆదివాసీ సంఘాల సమాఖ్య వంటి మరికొన్ని ఇతర సంస్థలతో కలసి జూన్ 2, 2016 తేదీన విశాఖలోని పౌర గ్రంధాలయం నందు ఒక ప్రజా వేదిక (పబ్లిక్ హియరింగ్)ను ఏర్పాటు చేసింది. మంచి అనుభవం, ప్రతిభాపాతవాలు కలిగిన ఐదుగురు ప్రముఖులు దీనికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి దాదాపుగా 100 మంది ఈ ప్రజా వేదికలో పాల్గొన్నారు. దీని ఆధారంగా జ్యూరీ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం మరియు తూర్పు గోదావరి నాలుగు జిల్లాల నుంచి వివిధ రకాల సమస్యలను ప్రతిబింబించే మొత్తం 12 వేరు వేరు కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, వివరంగా వ్రాసి (డాక్యుమెంట్ చేసి), నివేదికను సమర్పించింది. ఇవి కాకుండా ఇంకా ఎన్నో సమస్యలను పదుల సంఖ్యలో బాధితులు వేదికపై జ్యూరీ సభ్యులకు ఎంతో బాధతో వివరించారు. పైగా ఆన్-లైన్ ల్యాండ్ రికార్డుల్లోని సమస్యలపై ఒకే రోజులో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారుగా 500 ఫోన్ కాల్స్ ను నిర్వాహకులు అందుకొన్నారంటే, సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. రెవిన్యూ రికార్డులను కంప్యూటర్లలోనికి ఎక్కించడం మరియు ఆన్-లైన్ చేయడం వల్ల అసలైన భూమి యజమానులు మరియు రైతులు ఎదుర్కొన్న వివిధ సమస్యలకు సంబంధించి ప్రజలు లేవనెత్తిన అనేక అంశాలను, ఈ ఇబ్బందికర సమస్య పరిష్కారానికి కొన్ని సూచనలు ఈ నివేదికలో పొందుపరచబడ్డాయి.



**తమ కేసుల్లో (లిఖిత & మౌఖిక ఫిర్యాదులు రెండూ) ప్రజలు లేవనెత్తిన కీలక సమస్యలు :**

ఎక్కువ మంది పట్టాదారులు మరియు నిజమైన సాగుదాలెవరూ ఈ డిజిటల్ రికార్డులను ఇప్పటికిప్పుడు వెంటనే ఉపయోగించుకొనగలిగే స్థితిలో లేరు, కాబట్టి రెవిన్యూ రికార్డుల ఈ డిజిటలైజేషన్ మరియు ఆన్-లైన్ ఏర్పాట్ల ప్రక్రియ వల్ల వీరెవరికీ ఏ విధమైన ప్రయోజనం లేదనేది ఈ ప్రజా వేదిక నుండి వెలువడిన ఒక కీలకమైన మరియు ప్రబలమైన అంశం. ఈ డిజిటలైజేషన్ ప్రక్రియ సమయంలో చేపట్టిన మార్పుల గురించి వీరెవరికి తెలియదు. బాధితులెవరికీ తెలియజేయకుండానే ఈ మార్పులన్నీ చేసేశారు. సాధారణంగా ఎవరైనా డిజిటలైజేషన్ అంటే వ్యక్తులు ముందుగా లిఖిత పూర్వకంగా తయారుచేసిన రికార్డులనే యదాతదంగా కంప్యూటర్లల్లోకి ఎక్కిస్తారని భావిస్తారు. అలాగే ఈ డిజిటలైజేషన్‌తోపాటుగా, అవసరమైనప్పుడు వెంటనే సరిచూసుకోడానికి మరియు ఉపయోగించుకోవడానికి గ్రామ స్థాయిలో దాని నకలు ఒకటి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కూడా భావిస్తారు. అయితే దురదృష్టవశాత్తూ, అవినీతి రెవిన్యూ అధికారులు మరియు భూ కబ్జాదారుల మధ్య జరిగిన లాలుచీ/ నీతిబాహ్య చర్యల కారణంగా ఈ డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా ఎన్నో రకాల మార్పులు, అవాస్తవాలు ఈ రికార్డులలో చొప్పించబడ్డాయి. ఫలితంగా నిజమైన భూమి యజమానులు, కౌలు రైతులు మరియు ప్రభుత్వ భూమిని సాగుచేసుకొంటున్న భూమిలేని నిరుపేదల హక్కులకు తీవ్రమైన భంగం వాటిల్లుతుంది. ఇదంతా చివరికి నిజమైన సాగుదారులను కారు చీకట్లోకి నెట్టివేస్తుంది. ఏదైనా ఒక రికార్డులో ఒక తప్పు నమోదు అయ్యిందంటే, దాన్ని తిరిగి సరిదిద్దించుకోవలసిన బాధ్యత పూర్తిగా సాగుదారు మీదనే పడుతుంది.




ఆన్-లైన్ ల్యాండ్ రికార్డుల్లోని సమస్యలపై ఒకే రోజులో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారుగా 500 ఫోన్ కాల్స్ ను నిర్వాహకులు అందుకొన్నారంటే, సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

ఎక్కువ మంది పట్టాదారులు మరియు నిజమైన సాగుదాలెవరూ ఈ డిజిటల్ రికార్డులను ఇప్పటికిప్పుడు వెంటనే ఉపయోగించుకొనగలిగే స్థితిలో లేరు, కాబట్టి రెవిన్యూ రికార్డుల ఈ డిజిటలైజేషన్ మరియు ఆన్-లైన్ ఏర్పాట్ల ప్రక్రియ వల్ల వీరెవరికీ ఏ విధమైన ప్రయోజనం లేదనేది ఈ ప్రజా వేదిక నుండి వెలువడిన ఒక కీలకమైన మరియు ప్రబలమైన అంశం.

**దంచలేనమ్మా ఉదూది చూసిందట**

రికార్డులలో దొర్లిన తప్పులను సరిచేయించుకోవడానికి బాధితులు అనుసరించాల్సిన పద్ధతులు ఎంతో గందరగోళంగా, అధిక ఖర్చుతో కూడుకొని ఉండడం వల్ల నిజమైన సాగుదార్లు ఎన్నో వేదింపులకు గురవుతున్నారు. దీనివల్ల అవినీతికి, ఇంకా ఎన్నో దురాచారాలకు వరద గేట్లు ఎత్తివేసినట్లు అవుతుంది. ఏవైనా మార్పులను చేసే ముందు, సంబంధిత పక్షాలన్నీ ఈ ప్రక్రియలో పాల్గొనేలా చూసేందుకు సంబంధిత తాసీల్దారు అనుసరించాల్సిన విచారణ, ప్రచార, ప్రకటనా పద్దతులకు సంబంధించి ఒక నిర్దిష్ట యంత్రాంగమంటూ ఏదీ లేదు. రికార్డుల నమోదులో తెలిసో, తెలియకో జరిగిన తప్పులను తిరిగి సరిచేసే బాధ్యతకు సంబంధించి ఎలాంటి హామీ లేదు. ఈ విధమైన పరిణామానికి ముందు, అందుకు అనుగుణంగా ప్రజలను, అదేవిధంగా పరిపాలనా వ్యవస్థలను సిద్ధం చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు ఏమీ తీసుకోలేదు. ఈ ప్రక్రియను ఒక సరైన పద్ధతిలో నడిపే నియంత్రణా లేక తనిఖీ విధానాలేవీ ఏర్పాటు చేయలేదు. ఆయా నిర్ధిష్ట శాఖల వారీగా చేసిన పరిశీలనలు మరియు పర్యవసానాలు క్రింద విధంగా ఉన్నాయి.

రికార్డులలో దొర్లిన తప్పులను సరిచేయించుకోవడానికి బాధితులు అనుసరించాల్సిన పద్ధతులు ఎంతో గందరగోళంగా, అధిక ఖర్చుతో కూడుకొని ఉండడం వల్ల నిజమైన సాగుదార్లు ఎన్నో వేదింపులకు గురవుతున్నారు. దీనివల్ల అవినీతికి, ఇంకా ఎన్నో దురాచారాలకు వరద గేట్లు ఎత్తివేసినట్లు అవుతుంది.

i. **ఆన్-లైన్ ఎంట్రీల్లో తప్పుడు నమోదులు/ లోపాలు :**

- సర్వే నెంబర్లలలో తప్పులు
- సబ్ డివిజన్ నెంబర్లలలో తప్పులు
- విస్తీర్ణాలు మారిపోవడం (పెరగడం లేక తగ్గిపోవడం)
- కొన్ని సర్వే నెంబర్లు వదిలివేయడం
- పట్టాదారు ఇంటిపేరు మారిపోవడం
- పట్టాదారు పేరులో తప్పులు లేక ఏకపక్షంగా మార్చేయడం
- ఇంతకు ముందు మాన్యువల్ రికార్డులో ఉన్న సాగుదారు పేరు ఎలక్ట్రానిక్ రికార్డులో నమోదు కాకపోవడం
- హక్కుదార్లను ఏకపక్షంగా మార్చేయడం
- భూముల వర్గీకరణ మారిపోవడం
- ఈమధ్య కాలంలో జరిగిన మార్పులను, ప్రస్తుత వాస్తవ హోదాను పట్టించుకోకుండా, పాత రికార్డుల ఆధారంగా సమాచారం నమోదు చేయడం
- అదే రెవిన్యూ అధికారులచే జారీచేయబడిన ప్రస్తుతం అమలులోవున్న పట్టాదారు పాసు పుస్తకాల (పి.పి.బి.) /టైటిల్ డీడ్స్ (టి.డి.)ను పూర్తిగా పట్టించుకోకపోవడం.

అనుకోకుండా జరిగిన తప్పులను వదిలిపెడితే, కొన్ని నకిలీలు కావాలనే ఎస్.సి., ఎస్.టి., ఒంటరి మహిళలు, వృద్ధులు మొ. వారిని లక్ష్యంగా పెట్టుకొని మరీ సృష్టించారు.

ii. **చట్టం నియమనిబంధనల ఉల్లంఘన :**

- గ్రామంలోగానీ లేక సంబంధితులకు (ఇంటరెస్టెడ్ పార్టీస్) గానీ, కనీసం ఆయా సర్వే నెంబర్లకు పి.పి.బి/ టి.డి.లను కలిగివున్న వ్యక్తులకు సహితం మార్పులు చేయడానికి ముందు ఎలాంటి ప్రకటన ఇవ్వలేదు / సమాచారం ఇవ్వలేదు.
- ఆన్-లైన్ రికార్డులలో మార్పులు చేసే ముందు ఎలాంటి విచారణను చేపట్టలేదు.
- ఇది ఎ.పి. భూమి హక్కులు మరియు పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, 1971 యొక్క నిబంధనలు, అలాగే దాని నియమాలు ఉల్లంఘన.
- ఆర్.డి.ఓ. లేక జాయింట్ కలెక్టర్ లేక కలెక్టర్ వంటి ఏ ఉన్నతాధికారుల నుండి ఎటువంటి నియంత్రణకానీ, అజమాయిషీ లేక తనిఖీకానీ లేకుండా ఈ మార్పుల విషయంలో తాసిల్దారుకు అపరిమిత అధికారాలు ఇవ్వబడ్డాయి.




ఆన్-లైన్ రికార్డులలో మార్పులు చేసే ముందు ఎలాంటి విచారణను చేపట్టలేదు. ఇది ఎ.పి. భూమి హక్కులు మరియు పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, 1971 యొక్క నిబంధనలు, అలాగే దాని నియమాలు ఉల్లంఘన.

* పట్టాదారు పాసు పుస్తకాల చట్ట సవరణ (2016)కు ముందే ఈ పద్ధతిని (ఎలాంటి చట్టబద్దత లేకుండా) ప్రభుత్వం అమలు చేయడం మొదలు పెట్టింది.
* ఒక పారదర్శకత పద్ధతిలో ఆయా ప్రకటనలు (నోటిఫికేషన్స్), విచారణ మరియు మార్పుల ప్రక్రియ కొనసాగేలా చూసే సమర్ధవంతమైన మరియు నియంత్రణా యంత్రాంగం ఏదీ లేదు.
* మండల స్థాయి యంత్రాంగంపై ఎటువంటి జవాబుదారీతనం మోపలేదు.

iii. **సమస్యల పరిష్కారంలో ఉదాసీనత మరియు పూర్తి అసమర్థత :**

* 'మీ ఇంటికి మీ భూమి' కార్యక్రమంలో చేసిన పిర్యాదులను ఇంతవరకు పూర్తిగా పరిష్కరించలేదు. ఈ పిర్యాదులను గ్రామ, మండల స్థాయి రెవిన్యూ అధికారులు ఏమాత్రం పరిష్కరించకుండా, బాధితులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రక్కన పడేస్తున్నారు.
* తాసిల్దారు కార్యాలయంలో దాఖలు చేసిన ఫిర్యాదులు/ ఆరోపణలు ఒక నిర్దిష్ట సమయం లోపల పరిష్కరించే పద్ధతి ఏమీ లేదు. ఈ ఫిర్యాదుల పరిష్కారంపై ఒక సమర్థవంతమైన నియంత్రణా యంత్రాంగం అంటూ లేదు.
* పట్టాదారులు/సాగుదారులు రికార్డులను సరిచేయించుకోడానికి తమ తప్పు ఏమీ లేకపోయినా, రెవిన్యూ అధికారులు, సిబ్బంది చేసిన తప్పులకు, 'మీ సేవా' కేంద్రాల్లో అధికారిక రుసుములను, రెవిన్యూ అధికారులకు అనధికారిక రుసుములను చాలా సార్లు చెల్లించాల్సి వస్తుంది. దీంతో కంప్యూటరైజేషన్ ప్రయోజనం మరియు 'మీ సేవా' కేంద్రాల ద్వారా ప్రజలు తాసిల్దారు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారికి అన్ని సేవలను అందించాలన్న ఆశయం మొత్తం గంగలో కలిసాయి.
* అవినీతి మరియు లంచాల కోసం డిమాండు ఇంతింతై విశ్వరూపం దాల్చింది.

iv. **సాధారణ పరిశీలనలు :**

* ఈ డిజిటలైజేషన్ ప్రక్రియలో ప్రజా భాగస్వామ్యం చాలా తక్కువ. చాలామంది ఎస్.టి. సాగుదార్లకు ఈ డిజిటలైజేషన్ ప్రక్రియకు సంబంధించి సమాచారమే లేదు. పైగా, వారు సాగుచేసున్న భూముల విస్తీర్ణాన్ని, సర్వే నెంబర్లను ఈ డిజిటలైజేషన్ రాత్రికి రాత్రే మార్చేసింది. చాలా కేసుల్లో ఈ ఎలక్ట్రానిక్ పద్దతిలో చూపే సర్వే నెంబర్లు, విస్తీర్ణాలకు, గ్రామ స్థాయిలో ఎన్నో సంవత్సరాలుగా మనుష్యులు తయారుచేస్తూ వచ్చిన రికార్డులలో చూపుతున్న వివరాలకు ఎక్కడా పొంతన లేదు.
* ఒకసారి రికార్డులను డిజిటిలైజేషన్ చేయడమంటూ జరిగితే, ఇక వెంటనే గ్రుడ్డిగా అంతవరకూ మాన్యువల్‌గా ఉన్న ఆడంగల్ / పహాని మరియు ఇతర రికార్డులన్నిటిని రెవిన్యూ శాఖ పూర్తిగా సమాధి చేసేస్తుంది. ఇది చాలా మంది సాగుదారులకు మింగుడుపడడం లేదు.
* చాలా కేసుల విషయంలో భూకబ్జాదారులు గ్రామ రికార్డులలో అక్రమంగా తమ పేర్లను నిరభ్యంతరంగా చొప్పించుకోవడానికి ఈ డిజిటలైజేషన్ ప్రక్రియ వరద గేట్లు ఎత్తేసింది. బాధితులు ప్రస్తుత తమ అభ్యంతరాలను తెలుపుకోవడానికి వారికి రెవిన్యూ అధికార యంత్రాంగం కనీసం ఒక అవకాశం కూడా ఇవ్వలేదు. పైగా డిజిటలైజేషన్ అవినీతి రెవిన్యూ అధికారులకు ఒక స్వర్గంగా మారింది. తప్పుడు భూ బదిలీలకు వారు దీన్ని ఒక గొప్ప




**పట్టాదారులు/సాగుదారులు రికార్డులను సరిచేయించుకోడానికి తమ తప్పు ఏమీ లేకపోయినా, రెవిన్యూ అధికారులు, సిబ్బంది చేసిన తప్పులకు, 'మీ సేవా' కేంద్రాల్లో అధికారిక రుసుములను, రెవిన్యూ అధికారులకు అనధికారిక రుసుములను చాలా సార్లు చెల్లించాల్సి వస్తుంది.**

**ఈ డిజిటలైజేషన్ ప్రక్రియలో ప్రజా భాగస్వామ్యం చాలా తక్కువ. చాలామంది ఎస్.టి. సాగుదార్లకు ఈ డిజిటలైజేషన్ ప్రక్రియకు సంబంధించి సమాచారమే లేదు. పైగా, వారు సాగుచేసున్న భూముల విస్తీర్ణాన్ని, సర్వే నెంబర్లను ఈ డిజిటలైజేషన్ రాత్రికి రాత్రే మార్చేసింది.**

**ఒరోరన్నా నీ ఒళ్ళంతా ముళ్లురా, ఆకుపచ్చ రంగురా, కండంతా చేదురా? (కాకరకాయ)**

అవకాశంగా మలచుకొన్నారు. చిన్న సన్నకారు రైతులు, కౌలు రైతులు, ఎప్పటి నుండో ప్రభుత్వ భూములను సాగుచేసుకొంటున్న భూమిలేని నిరుపేదలు, అలాగే ఒంటరివాళ్ళు, వృద్ధుల వంటి బలహీనులు ఎప్పటికి ఈ డిజిటల్ రికార్డులను అందుకోలేరని, ఎప్పటికీ తమ హక్కులను పొందలేరని వీరికి చాలా బాగా తెలుసు.

- చాలా కేసుల్లో భూమి యజమాన్యం విషయంలో ఇప్పటికీ సివిల్ కేసులు నడుస్తూ ఉన్నాయి. అయితే కోర్టు తీర్పులు వచ్చే వరకు ఓపిక పట్టే పని లేకుండా రెవిన్యూ అధికారులకు లంచాలిచ్చి దొడ్డిదారిన అక్రమంగా తమ పేర్లను రికార్డులలో చేర్పించుకోవాలనుకొనే అవినీతి వ్యాజ్యదారుల (లిటిగెంట్స్)కు ఈ డిజిటలైజేషన్ ఒక తిరుగులేని అవకాశం కల్పించింది.

**పర్యవసానాలు (ఫలితాలు) :**

- ప్రభుత్వం ఈ చట్ట నియమాల సవరణల విషయంలో ముందుగా ఒక ప్రకటనను అదీ తెలుగులో విడుదల చేసి, తగినంత సమయాన్నిచ్చి, దీనిపై గ్రామ స్థాయిలో తగిన చర్చ జరిగేలా చూసేందుకు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు ఏమాత్రం ప్రయత్నించకపోవడం అత్యంత కలవరపెట్టే అంశం. జూన్ 18న అదీ ఇంగ్లీషులో విడుదల చేసిన ప్రాథమిక ప్రకటనపై అభ్యంతరాలు ఏవైనా వుంటే తెలపడానికి కేవలం 12 రోజుల సమయాన్ని మాత్రమే ఇచ్చింది. ఆ 12 రోజుల గడువు ముగిసీముగియగానే, ఒక్క రోజు కూడా వేచి చూడకుండా జూలై 1, 2016 తేదీన అంతిమ ప్రకటనను జారీ చేసింది. లక్షలాది మంది భూ యజమానులు మరియు సాగుదార్లపై ప్రభావం చూపే ఇంత క్లిష్టమైన విషయాన్ని ఆఘమేఘాల మీద అర్థం చేసుకోవడం ఎవరికైనా కష్టమే, పైగా ఆ ఇంగ్లీషు భాషను లేక మార్పుచెందే ఆ నియమాల ఫలితాలను వీరెవరూ అర్థం చేసుకోలేరు. పారదర్శకత, బాధ్యతాయుత సుపరిపాలనలకు నిజంగా ఈ మాత్రం సరిపోతుందా?
- ఇంతవరకూ ప్రజలకు కాగితాల రూపంలో జారీచేస్తూ వచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలు (పి.పి.బి.ఎస్.) మరియు పట్టాలు (టైటిల్ డీడ్స్) వారికి భూమి స్వాధీనం, అదేవిధంగా యజమాన్యం విషయంలో ఒక భద్రతా భావాన్ని ఇచ్చేవి. కానీ దాన్నే ఇప్పుడు ఆన్-లైన్ చేసేటప్పటికి, అవి ఎప్పటికీ భద్రం కావని, వాటిని ఏ సమయములోనైనా, ఏ తాసీల్దారైనా తమకు తెలియకుండానే మార్చేయవచ్చని భయపడుతున్నారు.
- ఈ డిజిటలైజేషన్ వ్యవస్థ ఎక్కువ మంది సాగుదార్లను పరాయివాళ్లను చేసింది. వీరెవరికీ ఈ వ్యవస్థతోగానీ, దీని ఫలితాలతోగానీ వ్యవహరించగలిగే దక్షత లేదు.
- మొత్తం రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు వందల కోట్ల రూపాయల డబ్బు లంచాల రూపంలో మారకం కావడానికి ఇది తలుపులు బార్లా తెరిచిందని చెప్పాలి.
- లోపాల దిద్దుబాటు కోసం రైతులు తమ వ్యవసాయాన్ని వదిలిపెట్టి, తాసీల్దారు కార్యాలయం చుట్టూ ప్రదక్షణాలు చేయాలి. ఇది వారికి ఎంతో అసౌకర్యం కలిగిస్తుంది.
- ఈ ఆన్-లైన్ వ్యవస్థ వ్యవసాయం చేయకుండా ఎక్కడో విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాల్లో ఉంటున్న 10% భూమి యజమానులకు మాత్రమే సౌకర్యవంతంగా ఉండడం నిజంగా విచారించదగ్గ విషయం, పైగా వీరెవరూ తాసీల్దారు ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని వుండదు. ఒక్క క్లిక్‌తో తమ పనులన్నీ దర్జాగా చేయించుకోగలిగిన పరిస్థితి. నిజమైన వ్యవసాయదారులు ఎవరికీ కంప్యూటరుగానీ, ఇంటర్నెట్ సౌకర్యంగానీ, లేక పరిజ్ఞానం గానీ లేక ఈ పర్యవసానాల నుండి బయటపడగలిగే స్థోమత / పరపతిగానీ కచ్చితంగా వుండవు.




**ప్రభుత్వం ఈ చట్ట నియమాల సవరణల విషయంలో ముందుగా ఒక ప్రకటనను అదీ తెలుగులో విడుదల చేసి, తగినంత సమయాన్నిచ్చి, దీనిపై గ్రామ స్థాయిలో తగిన చర్చ జరిగేలా చూసేందుకు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు ఏమాత్రం ప్రయత్నించకపోవడం అత్యంత కలవరపెట్టే అంశం.**



**ఇంతవరకూ ప్రజలకు కాగితాల రూపంలో జారీచేస్తూ వచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలు (పి.పి.బి.ఎస్.) మరియు పట్టాలు (టైటిల్ డీడ్స్) వారికి భూమి స్వాధీనం, అదేవిధంగా యజమాన్యం విషయంలో ఒక భద్రతా భావాన్ని ఇచ్చేవి. కానీ దాన్నే ఇప్పుడు ఆన్-లైన్ చేసేటప్పటికి, అవి ఎప్పటికీ భద్రం కావని భయపడుతున్నారు.**

- సమాజం మొత్తం అంతోఇంతో సమానంగా విద్యావంతులు, విజ్ఞానవంతులైవుండి వివిధ వర్గాలు, కులాల మధ్య పెద్దగా విభేదాలు లేకపోతే తప్పా ఈ రకమైన ప్రయత్నాలు ఫలించవు. అలాంటిది అసమానతలు మెండుగా వుండడమే కాకుండా నిరంతరం పెరుగుతుండే భారతీయ సమాజం అందులోనూ ఆంధ్రప్రదేశ్‌కు ఇవి సరిపోవు.

- హక్కుల రికార్డు చాలా ముఖ్యమైన మరియు ప్రాథమికమైన రికార్డు. సివిల్ కోర్టులలో ఆస్తులకు సంబంధించిన తగాదాలలో వీటినే రుజువులు/సాక్ష్యాలుగా ఉపయోగిస్తారు. ఇటువంటి రికార్డులలోని పేర్లలో ఏకపక్ష మార్పులు, భారీ సంఖ్యలో లొసుగులకు / వ్యాజ్యాలకు దారితీస్తాయి. అంతేకాకుండా, దీనివల్ల పలుకుబడి కలిగిన వ్యక్తులు తమ తెలివితేటలను, న్యాయ వ్యవస్థలతో తమకున్న పరిచయాలను దుర్వినియోగ పరచి, నిజమైన హక్కుదారులు, సాగుదారులకు వ్యతిరేకంగా తమకు అనుకూలంగా సివిల్ కోర్టులలో 'ఇంజెక్షన్' ఉత్తర్వులను పొందవచ్చు. ఫలితంగా తమవైపు నుండి ఏ తప్పులేని రైతులు అన్యాయంగా కోర్టుల చుట్టూ తిరగాల్సిరావడమే కాకుండా, తమ భూములను కాపాడుకోడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి వస్తుంది. అయినా ఈ న్యాయ పోరాటంలో వీరు కచ్చితంగా గెలుపొందుతారనే గ్యారంటీ ఏమీ లేదు. వీరి అంతస్తుల్లో అసమానతల వల్ల ఒక్కొక్కసారి ఓడిపోనూవచ్చు.

హక్కుల రికార్డు చాలా ముఖ్యమైన మరియు ప్రాథమికమైన రికార్డు. సివిల్ కోర్టులలో ఆస్తులకు సంబంధించిన తగాదాలలో వీటినే రుజువులు/సాక్ష్యాలుగా ఉపయోగిస్తారు. ఇటువంటి రికార్డులలోని పేర్లలో ఏకపక్ష మార్పులు, భారీ సంఖ్యలో లొసుగులకు / వ్యాజ్యాలకు దారితీస్తాయి.

**తక్షణం చేపట్టాలిసిన దిద్దుబాటు చర్యలు :**

- ప్రభుత్వం, జి.ఓ.ఎమ్.ఎస్. నం. 271 సవరణ నియమాల అమలును, అదేవిధంగా బ్యాంకు మరియు రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో ప్రయోజనాల కొరకు ఏర్పాటు చేసిన ఆన్-లైన్ ప్రక్రియను తక్షణం నిలిపి వేయాలి. లేదంటే ఈ డిజిటల్ రికార్డులో అక్రమంగా పేర్లు నమోదుకాబడిన నకిలీ వ్యక్తులంతా నిజంగా భూమిపై ఎటువంటి యాజమాన్య హక్కులు లేకపోయినా కూడా, బ్యాంకు రుణాలు, ఇతర ప్రయోజనాలన్నిటిని అన్యాయంగా కాజేస్తారు. ఫలితంగా నిజమైన యజమానులు మాత్రం తమ చట్టబద్ధమైన హక్కులకు పూర్తిగా దూరమవుతాయి.




- ప్రభుత్వం ప్రజలతో ఒక విస్తృత స్థాయిలో చర్చలు, సంప్రదింపులు జరిపి, వాటి ఆధారంగా ఈ రెవిన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పునః పరిశీలించాలి. డిజిటలైజేషన్ పేరుతో గ్రామ రికార్డులలో ఎలాంటి మార్పు చేయదలచినా, అవి సంబంధిత పట్టాదారులు, కౌలుదారులు మొదలైన వారందరికి ముందుగా ఆయా మార్పులను గూర్చి తెలియపరచి, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా, వారి వారి అభిప్రాయాలను, అభ్యంతరాలను వివరించుకోడానికి అందరికీ సమానమైన అవకాశాలను కల్పించాలి. లేదంటే ఇది రాష్ట్రంలోని వేలాది మంది చిన్న సన్నకారు రైతుల భూమి యజమాన్య, అనుభవ హక్కులతో చెలగాట మాడడమే అవుతుంది.

డిజిటలైజేషన్ పేరుతో గ్రామ రికార్డులలో ఎలాంటి మార్పు చేయదలచినా, అవి సంబంధిత పట్టాదారులు, కౌలుదారులు మొదలైన వారందరికి ముందుగా ఆయా మార్పులను గూర్చి తెలియపరచి, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా, వారి వారి అభిప్రాయాలను, అభ్యంతరాలను వివరించుకోడానికి అందరికీ సమానమైన అవకాశాలను కల్పించాలి.

- తప్పుల దిద్దుబాటు మరియు అభ్యంతరాల తొలగింపు ప్రక్రియ ప్రతిఒక్క రెవిన్యూ గ్రామం, మండలంలో సంపూర్ణంగా పూర్తయిన తరువాత మాత్రమే డిజిటలైజేషన్ను అధికారికంగా ఖరారు చెయ్యాలి. దశల వారీగా కూడా దీన్ని పూర్తి చేయవచ్చు, రాష్ట్రమంతా ఒకేసారి జరిగిపోవాలన్న తొందర ఏమీ లేదు.

- షెడ్యూల్డ్ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు అలాగే భూమి విలువ (ఖరీదు) అధికంగా వుండే ప్రాంతాలపై ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించాలి.




**నక్క ముదిరితే వఱడు, మనిషి ముదిరితే పిశాచి**

- డిజిటలైజేషన్ ప్రక్రియను పైన సూచించిన జాగ్రత్తలన్నీ కచ్చితంగా పాటించిన తరువాతనే ప్రవేశపెట్టినప్పటికీ కూడా, డిజిటలైజేషన్ చేయబడిన రికార్డులను ఎప్పటికప్పుడు సరిపోల్చి చూసుకోవడానికి దీనికి సమాంతరంగా ఒక (వ్రాత ప్రతిని) మాన్యువల్ రికార్డును కూడా సిద్ధం చేసి, గ్రామ స్థాయిలో ప్రజలందరికీ అందుబాటులో వుంచాలి. సాధారణంగా ఈ వ్రాత ప్రతిలోని సమాచారానికి, డిజిటలైజేషన్ తరువాత ఆన్‌లైన్ రికార్డుల్లో కనిపించే సమాచారానికి మధ్య ఎట్టి పరిస్థితుల్లోనూ తేడా ఉండకూడదు. ఒక వేళ ఏదైనా సమాచారంలో మార్పు చేయదలిస్తే, ముందుగా ఆ మార్పు గురించి దానివల్ల ప్రభావితులయ్యే వారందరికీ తెలిసేలా తెలుగులో తప్పక ప్రచారం చేయాలి. అలాగే వారు తమ అభ్యంతరాలను వినిపించుకోడానికి తగిన సమయం వారికి ఇవ్వాలి. ఇలా సహజ న్యాయ సూత్రాలన్నిటినీ ఖచ్చితంగా పాటించిన తరువాత మాత్రమే డిజిటల్ రికార్డులను ఖాయపర్చాలి. ఈ ప్రక్రియ వల్ల ఒనగూరే ప్రయోజనాలేవీ నకిలీ వ్యక్తులపరం కాకుండా చూడాలంటే ఇది చాలా విస్తృత ప్రక్రియ కాబట్టి కొంతకాలం పాటు కొనసాగడం సహజం. అలా కొనసాగే సమయంలో డిజిటల్ రికార్డుల వర్తింపును నిలిపివేయడం తప్పనిసరి.


డిజిటలైజేషన్ ప్రక్రియను పైన సూచించిన జాగ్రత్తలన్నీ కచ్చితంగా పాటించిన తరువాతనే ప్రవేశపెట్టినప్పటికీ కూడా, డిజిటలైజేషన్ చేయబడిన రికార్డులను ఎప్పటికప్పుడు సరిపోల్చి చూసుకోవడానికి దీనికి సమాంతరంగా ఒక (వ్రాత ప్రతిని) మాన్యువల్ రికార్డును కూడా సిద్ధం చేసి, గ్రామ స్థాయిలో ప్రజలందరికీ అందుబాటులో వుంచాలి.


- ఈ భూమి రెవిన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పర్యవేక్షించడానికి ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ హోదాకు తగ్గని ఒక ప్రత్యేక అధికారిని మండలాని కొకరిని ప్రత్యేకించి నియమించాలి. బాధితులు తమ అభ్యంతరాలను తెలుపుకోడానికి తగినంత అంటే 2–3 నెలల గడువునిచ్చి, ఫిర్యాదులను అందరి నుండి స్వీకరించి, వాటి పరిష్కారానికి ఖచ్చితంగా ప్రయత్నించాలి.

- ఎక్కువ పిర్యాదులు నమోదైన మండలాల్లో సి.ఐ.డి. లేక విజిలెన్స్ శాఖచే ఒక స్వతంత్ర విచారణను ప్రభుత్వం ప్రాధమికంగా జరిపించాలి. ఆ తరువాత ఒక వ్యవస్థీకృత న్యాయ విచారణను అన్ని మండలాల్లోనూ ఖచ్చితంగా చేపట్టి. ఈ డిజిటలైజేషన్ ప్రక్రియలో దొర్లిన లోపాలను సరిచేయాలి. అలాగే నకిలీ వ్యక్తులు మరియు రెవిన్యూ అధికారుల మధ్య జరిగిన తప్పుడు వ్యవహారాలను గుర్తించి, అవినీతి నిరోదక చట్టం మరియు భారత శిక్షాస్మృతుల ప్రకారం దోషులను కఠినంగా శిక్షించాలి.


ఎక్కువ పిర్యాదులు నమోదైన మండలాల్లో సి.ఐ.డి. లేక విజిలెన్స్ శాఖచే ఒక స్వతంత్ర విచారణను ప్రభుత్వం ప్రాధమికంగా జరిపించాలి. ఆ తరువాత ఒక వ్యవస్థీకృత న్యాయ విచారణను అన్ని మండలాల్లోనూ ఖచ్చితంగా చేపట్టి. ఈ డిజిటలైజేషన్ ప్రక్రియలో దొర్లిన లోపాలను సరిచేయాలి.


- జ్యూరీ ఎంతో వివరంగా రికార్డు చేసి, ఈ నివేదికకు జత చేసిన 12 నిర్దిష్ట కేసులను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరించాలి, ఈ కేసుల విషయంలో సంబంధిత మండల, జిల్లా రెవిన్యూ అధికారుల నుండి సవివరమైన వ్రాత పూర్వక వివరణను కోరాలి.

- భూమి రికార్డులకు సంబంధించి కోనేరు రంగరాయ కమిటీ సిఫార్సులను తప్పక పరీక్షించాలి. వాటి అమలు కొరకు జరిగిన ప్రయత్నాలను, వాటి ప్రగతిని కూలంకషంగా చర్చించాలి.




ప్రజా న్యాయమూర్తుల నివేదిక
(తెలుగు అనువాదం – **మల్లిక్**)





# ప్లాస్టిక్ వాడకం నివారణకు అడ్డతీగలలో ప్రచార కార్యక్రమం

లయ సంస్థ ఆదివాసీ సముదాయాల సుస్థిర అభివృద్ధి కొరకు తూర్పు గోదావరి జిల్లాలోని అడ్డతీగల ప్రాంతాన్ని ప్రధాన క్షేత్రంగా చేసుకొని గత ముప్పై సంవత్సరాలుగా పని చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. దీని కార్యక్రమాల్లో వాతావరణ పరివర్తన (క్లైమేట్ చేంజ్) సమస్యల పరిష్కారం కూడా ఒక ముఖ్య అంశం. ఈ పర్యావరణ పరివర్తన నేడు ప్రపంచ మానవాళి మొత్తాన్ని కలవరపెడుతున్న, ఇంకా చెప్పాలంటే భూగోళంపై గల సమస్త జీవరాశి మనుగడకే ఒక సవాలుగా మారిన సమస్య. ఇందుకు కారణమవుతున్న ముఖ్య కారకాల్లో ప్లాస్టిక్ వినియోగం కూడా ఒకటి. కాబట్టి ప్రారంభ ప్రయత్నంగా అడ్డతీగల పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించాలన్న (ప్లాస్టిక్ ఫ్రీ పంచాయతీ) ప్రధానోద్దేశ్యంతో సంస్థ ఈ సంవత్సరం ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా ప్రజలకు సమస్యపై అవగాహనను పెంచడానికి వివిధ పద్ధతుల్లో సంస్థ ఒక విస్తృత ప్రచారానికి కృషి చేస్తుంది.

**పర్యావరణ పరివర్తన నేడు ప్రపంచ మానవాళి మొత్తాన్ని కలవరపెడుతున్న, ఇంకా చెప్పాలంటే భూగోళంపై గల సమస్త జీవరాశి మనుగడకే ఒక సవాలుగా మారిన సమస్య. ఇందుకు కారణమవుతున్న ముఖ్య కారకాల్లో ప్లాస్టిక్ వినియోగం కూడా ఒకటి. కాబట్టి ప్రారంభ ప్రయత్నంగా అడ్డతీగల పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించాలన్న (ప్లాస్టిక్ ఫ్రీ పంచాయతీ) ప్రధానోద్దేశ్యంతో సంస్థ ఈ సంవత్సరం ఒక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది.**

- ⇨ ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వీటివల్ల తలెత్తే వాతావరణ సమస్యలపై విద్యార్థులకు తరగతులు నిర్వహించడం
- ⇨ ప్రచార రథంపై గ్రామాల్లో తిరుగుతూ, మైకులో ప్లాస్టిక్ వినియోగం వల్ల సమస్యలను గురించి వివరిస్తూ, దీని వాడకాన్ని పూర్తిగా అరికట్టాలని ప్రజలను కోరడం.
- ⇨ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై కరపత్రాలు ముద్రించడం, గోడ పత్రికలు వ్రాయించడం
- ⇨ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి గ్రామ స్థాయి అవగాహనా సమావేశాలు నిర్వహించడం.
- ⇨ ప్రజలతోనూ, వ్యాపారస్తులతోనూ అన్ని స్థాయిల్లో సంప్రదింపులు జరిపి, సమస్యపై అవగాహనను పెంచడం ద్వారా సమస్యా పరిష్కారం, వీటి నిషేదానికి అవసరమైన చర్యలు చేపట్టడం మొదలైనవి.

**కంచి అంటే కింద కుందేలు పిల్ల (చెదలు)**

జూన్ 6వ తేదీన (2016) సంస్థ కార్యాలయంలో ఈ ***ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ జి. బుల్లియ్యగారు*** ఏర్పాటు చేసిన ప్రజావేదికలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ శ్రీమతి పప్పుల చిట్టిమ్మ, వార్డు సభ్యులు పిలిదిండి నాగ వరప్రసాద్, మామిడి రాజు, బతానీ వరలక్ష్మి, ఈ.ఓ.పి.ఆర్.డి. యు. నాగేశ్వరరావు గార్లు తదితరులు కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు తెలపడమే కాకుండా, తదుపరి జరిగిన ప్రచార కార్యక్రమాలన్నిటిలోనూ చురుకైన పాత్ర పోషించారు. ఈ సదస్సులో గ్రామ సర్పంచ్ గారు సంస్థ ప్రచురించిన గోడ పత్రిక, కరపత్రాలు, ఆడియో, వీడియో క్లిప్పింగులను ఆవిష్కరిస్తూ, ఇకపై ప్లాస్టిక్ వాడకానికి ప్రతి ఒక్కరూ స్వస్తి పలకాలని కోరారు.



జూలై 6వ తేదీన ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల సంభవించే నష్టాలపై సంస్థ స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీపీ సత్తిబాబు గారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలకు తానే ఒక ప్రత్యక్ష సాక్షినని, ఇవి తన పొలంలో విపరీతంగా పేరుకొనిపోయి, పంటలు సరిగా పండడం లేదని, తనలాగే చాలా మంది రైతులు దీనివల్ల బాధపడుతున్నారని, ప్లాస్టిక్ ఆధారిత వస్తువుల వినియోగం నేడు మనిషికి ప్రాణ సంకటంగా మారుతుందని అన్నారు. పంచాయతీ సర్పంచ్, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ, ఏజన్సీ 11 మండలాల్లో తొలిసారిగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లను నిషేధించిన పంచాయతీ మన అడ్డతీగలేనని అన్నారు. వీటిని ఎవరు విక్రయించినా, కొనుగోలు చేసిన రూ. 500 జరిమానా విధిస్తామని ఈ.ఓ.పి.ఆర్.డి. నాగేశ్వరరావు హెచ్చరించారు. రాబోయే రెండు, మూడు నెలల్లో ఈ అడ్డతీగల పంచాయతీని ప్లాస్టిక్ రహిత పంచాయతీగా మార్చడానికి లయ సంస్థ కృషి చేస్తుందని ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చెప్పారు.

**పంచాయతీ సర్పంచ్, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ, ఏజన్సీ 11 మండలాల్లో తొలిసారిగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లను నిషేధించిన పంచాయతీ మన అడ్డతీగలేనని అన్నారు.**

సదస్సు అనంతరం ప్లాస్టిక్ వినియోగం వల్ల అనర్థాలను తెలిపే ప్లే కార్డులు, బ్యానర్లతో ఎం.పి.డి.ఓ. కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా వారాంతపు సంత వరకు ఒక ర్యాలీని సంస్థ నిర్వహించింది. గ్రామ కూడలి అయినటువంటి దేవీ సెంటర్లో మానవ హారంగా ఏర్పడి, ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా నినిదాలు చేశారు. ఏ.ఓ., శ్రీ పి. గాంధీ, పంచాయతీ వార్డు సభ్యులు, లయ సిబ్బంది, విద్యార్థులు తదితరులందరూ దీనిలో పాల్గొన్నారు. అడ్డతీగల పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ఇలా గత మూడు నెలల నుండి వివిధ కార్యక్రమాల పరంపర కొనసాగుతుంది. ముందుముందు ఈ ప్రచార కార్యక్రమాన్ని చుట్టుప్రక్కల గ్రామ పంచాయితీలకు కూడా విస్తరింపజేసి, ప్లాస్టిక్ వాడకాన్ని సమర్ధవంతంగా అరికట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నది కార్యక్రమ లక్ష్యం.





**ప్రోగ్రాం కో-ఆర్డినేటర్**
లయ, అడ్డతీగల




## అటవీ హక్కులచట్టంపై తరచూ ఎదురయ్యే ప్రశ్నలు

**1. అటవీ హక్కుల దరఖాస్తు పెట్టుకోవడానికి ఏమైనా కాలపరిమితి ఉందా?**

అటవీ హక్కుల నియమాలు (1) (1) (ఎ) క్రింద అటవీ హక్కుల కమిటీలను దరఖాస్తులు స్వీకరించమని గ్రామసభ చేపట్టవచ్చును. దరఖాస్తులు స్వీకరణకు ప్రకటన ఇచ్చిన తేది నుంచి 3 నెలలులోగా అటవీ హక్కులను కోరే దరఖాస్తుదారులు ఇవ్వాలి. అవసరమనుకుంటే దరఖాస్తులు స్వీకరించే కాలాన్ని గ్రామసభ పొడిగించవచ్చు. కాబట్టి అటవీ హక్కుల గుర్తింపు చట్టం క్రింద దాఖలు చేసుకొనే క్లైమ్స్‌కు ఎటువంటి కాలపరిమితిని చట్టం నిర్ధేశించ లేదు.

> అటవీ హక్కుల నియమాలు (1) (1) (ఎ) క్రింద అటవీ హక్కుల కమిటీలను దరఖాస్తులు స్వీకరించమని గ్రామసభ చేపట్టవచ్చును. దరఖాస్తులు స్వీకరణకు ప్రకటన ఇచ్చిన తేది నుంచి 3 నెలలులోగా అటవీ హక్కులను కోరే దరఖాస్తుదారులు ఇవ్వాలి. అవసరమనుకుంటే దరఖాస్తులు స్వీకరించే కాలాన్ని గ్రామసభ పొడిగించవచ్చు. కాబట్టి అటవీ హక్కుల గుర్తింపు చట్టం క్రింద దాఖలు చేసుకొనే క్లైమ్స్‌కు ఎటువంటి కాలపరిమితిని చట్టం నిర్ధేశించ లేదు.

**2. అటవీ హక్కుల జిల్లాస్థాయి కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న కలెక్టర్ తన బాధ్యతలను ఆర్.డి.ఒ/ సబ్ కలెక్టర్‌కు బదిలీ చేయవచ్చునా?**

అటవీ హక్కుల పత్రాలపై జిల్లా కలెక్టర్ మాత్రమే సంతకం చేయాలి. జిల్లాస్థాయి కమిటీకి అటవీహక్కుల నియమం (8 హెచ్) క్రింద ప్రత్యేక చట్టపరమైన బాధ్యతలు ఇవ్వబడ్డాయి. అందువల్ల జిల్లాకలెక్టర్ అధికారాన్ని ఆర్.డి.ఒ. వినియోగించకూడదు.

**3. అటవీహక్కుల కమిటీ స్థానంలో మరొక కమిటీని ఏర్పరచి చట్టం అమలు చేయవచ్చునా?**

అటవీ హక్కుల చట్టం క్రింద గ్రామసభ సభ్యులతో ఏర్పర్చిన అటవీ హక్కుల కమిటీ మాత్రమే గ్రామసభకు అనుసంధానంగా బాధ్యతలు నిర్వర్తించాలి. (రూల్ 4(1) (ఇ))

**4. పురపాలక పట్టణ ప్రాంతాలలో సబ్ డివిజన్ కమిటీ సభ్యులను నియమిస్తారా?**

సబ్ డివిజన్ కమిటీ సభ్యుల నియామకం అటవీ హక్కుల చట్ట నియమాలు తెలియజేస్తున్నాయి. అయితే పురపాలక పట్టణ ప్రాంతాల్లో సబ్ డివిజన్ కమిటీ సభ్యుల ప్రాతినిధ్యంపై గిరిజన సంక్షేమ శాఖ కొన్ని మార్గదర్శకాలు 2012లో తీసుకువచ్చింది. ఆరవ షెడ్యూలు ప్రాంతాలు మినహాయించి ఇతర పట్టణ, నగర ప్రాంతాల్లో పురపాలక, నగర పాలక సంస్థలు నామినేట్ చేయబడిన సభ్యులు సబ్ డివిజన్, జిల్లా స్థాయి అటవీ హక్కుల గుర్తింపు కమిటీలలో సభ్యులుగా వ్యవహరిస్తారు. నామినేట్ కాబడిన సభ్యులలో కనీసం ఇద్దరు గిరిజనులై ఉండాలి. వారు అటవీ ప్రాంతాలలో నివశిస్తూ లేదా ప్రత్యేక సమస్యాత్మక ఆదివాసీ జాతి తెగలకు చెందినవారై ఉండాలి. ఒకవేళ గిరిజనులు లేని పక్షంలో సంప్రదాయక అటవీ నివాసితులు ఇద్దరిని సభ్యులుగా నామినేట్ చేయవచ్చును. అందులో ఒకరు మహిళా సభ్యులై ఉండాలి.

**5. గ్రామసభ తిరస్కరించిన దరఖాస్తులు పునః విచారణ చేయవచ్చునా?**

అటవీ హక్కుల గుర్తింపు విచారణలో గ్రామసభ మరియు సబ్ డివిజనల్ స్థాయి

**నట్టింట ఉండి నా భాగ్యము అంటే, ఉట్టి మీద నుంచి ఊడి పడుతుందా?**

కమిటీల నిర్ణయంపై అప్పీలు చేసుకొనే అవకాశం చట్టం కల్పించింది. ఒకవేళ గ్రామసభ తీసుకున్న నిర్ణయాలు అసంపూర్ణ విచారణ ఆధారంగా తీసుకొన్నాయని భావిస్తే సబ్ డివిజనల్ లేదా జిల్లా స్థాయి కమిటీ దరఖాస్తులను పునః విచారణకు తిరిగి గ్రామసభకు పంపించవచ్చు. ఒకవేళ గ్రామసభ నిర్ణయాలు సవరించడం లేదా తిరస్కరించే సందర్భాలలో ఉన్నత స్థాయి కమిటీకి సహేతుక కారణాలు తెలియజేయాలి. (రూల్ 12 (ఎ) (10). విచారణలో ఏర్పడిన సాంకేతిక కారణాలు జూపి దరఖాస్తులను తిరస్కరించడానికి వీలులేదు. (రూల్ 12 (ఎ)(10). అసంపూర్ణ సాక్ష్యాలు ఆధారంగా తిరస్కరించిన దరఖాస్తులపై సబ్ డివిజనల్ మరియు జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీలు కూడా పునః విచారణ చేపట్టే అవకాశం ఉందని గిరిజన సంక్షేమ శాఖ 2015లో ఉత్తర్వులు జారీ చేసింది.

**6. జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటీ తీసుకున్న నిర్ణయంపై అప్పీళ్ళు దాఖలు చేయవచ్చునా?**

జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటీ తీసుకున్న నిర్ణయంపై ఎటువంటి అప్పీళ్ళు దాఖలు చేసుకొనేందుకు వీలులేదు. జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటీ నిర్ణయం అంతిమంగా చట్టం భావిస్తుంది. అయితే చట్ట వ్యతిరేకంగా తీసుకున్న జిల్లాస్థాయి కమిటీ నిర్ణయాలను సవాళ్ళు చేస్తూ రాష్ట్ర హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేసుకోవచ్చును. అలాగే జిల్లా స్థాయి కమిటీ తీసుకున్న నిర్ణయం అటవీ హక్కుల చట్టం లేదా నియమాలకు విరుద్ధంగా ఉన్నట్లయితే రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీకి ముందుగా నోటీసు ఇచ్చి గ్రామసభ విచారణను సెక్షన్ 8 కింద చేపట్టవచ్చు.

**7. గ్రామసభ నిర్వహణలో షెడ్యూల్డ్ ప్రాంతాలకు మైదాన ప్రాంతాలకు ఏమైనా తేడా వుందా?**

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో లేదా మైదాన ప్రాంతాల్లో గ్రామసభలను గ్రామస్థాయి లేదా ఆవాస స్థాయిలోనే నిర్వహించాలి.

**8. గ్రామ పంచాయితీ స్థాయిలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలు కోసం గ్రామసభను ఏర్పర్చి మరియు సమావేశాలు నిర్వహించవచ్చునా?**

అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద గ్రామసభ మరియు గ్రామం అనేవి సెక్షన్ 2(జి)2(పి) క్రింద నిర్వచించబడ్డాయి. అందువల్ల గ్రామ పంచాయితీ స్థాయిలో గ్రామసభ ఏర్పర్చడానికి వీలులేదు. గ్రామసభలను గ్రామ/ఆవాస స్థాయిలోనే ఏర్పర్చి, నిర్వహించాలి.

**9. గ్రామసభకు ఎవరు అధ్యక్షత వహిస్తారు? గ్రామసభ సమావేశాలకు పంచాయితీ సెక్రటరీ హాజరు అవసరమా?**

తొలిసారిగా అటవీ హక్కుల కమిటీ ఏర్పాటు సందర్భంలో మాత్రమే గ్రామ పంచాయితీ గ్రామసభను ఏర్పాటు చేసి అటవీ హక్కుల గుర్తింపు కమిటీ ఏర్పరుస్తుంది. తర్వాత జరిగే గ్రామసభలకు, అటవీ హక్కుల కమిటీ బాధ్యత తీసుకుంటుంది. అటవీ హక్కుల కమిటీ సెక్రటరీ గ్రామసభ సెక్రటరీగా వ్యవహరిస్తారు. పంచాయితీకి లేదా వాటి సిబ్బందికి ఎటువంటి సంబంధం ఉండదు.

**10. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఏయే ప్రాంతాలకు వర్తిస్తుంది?**

అటవీ భూములపై వ్యక్తిగత లేదా ప్రజల సామూహిక హక్కు గుర్తింపు కోసం అటవీ హక్కుల చట్టం తీసుకురాబడింది. సెక్షన్ 2(డి) కింద అటవీ భూమి నిర్ణయించబడింది. సుప్రీంకోర్టు గోదావర్మన్ కేస్‌లో 'అడవి' నిర్వహణ విషయంలో నిఘంటువు నిర్వహణ పరిగణలోకి తీసుకోవాలని అభిప్రాయపడింది. అటవీ హక్కుల గుర్తింపు చట్టం క్రింద అటవీ భూమి పరిధిలోకి వర్గీకరించని అడవులు, సరిహద్దులు నిర్ధారణ లేని అటవీ భూములు, అటవీ భూములుగా ప్రకటించబడిన లేదా ప్రకటన ఇచ్చినట్లుగా భావించబడే భూములు, రక్షిత, రిజర్వు, అభయారణ్య మరియు జాతీయ పార్కులు వస్తాయి. భారతీయ అటవి చట్టం 1927 కింద అటవీ భూములుగా గుర్తించబడే బంజరు భూములు కూడా పరిగణలోకి వస్తాయి.



– డా॥ పల్లా త్రినాథరావు

*(తరువాయి భాగం... వచ్చే సంచికలో)*

జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటీ తీసుకున్న నిర్ణయంపై ఎటువంటి అప్పీళ్ళు దాఖలు చేసుకొనేందుకు వీలులేదు. జిల్లాస్థాయి అటవీ హక్కుల కమిటీ నిర్ణయం అంతిమంగా చట్టం భావిస్తుంది. అయితే చట్ట వ్యతిరేకంగా తీసుకున్న జిల్లాస్థాయి కమిటీ నిర్ణయాలను సవాళ్ళు చేస్తూ రాష్ట్ర హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేసుకోవచ్చును.

అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద గ్రామసభ మరియు గ్రామం అనేవి సెక్షన్ 2(జి)2(పి) క్రింద నిర్వచించబడ్డాయి. అందువల్ల గ్రామ పంచాయితీ స్థాయిలో గ్రామసభ ఏర్పర్చడానికి వీలులేదు. గ్రామసభలను గ్రామ/ఆవాస స్థాయిలోనే ఏర్పర్చి, నిర్వహించాలి.







## ఉత్తమ యువ సామాజిక కార్యకర్త పురస్కారం

ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో, వ్యక్తిగత స్వార్థం, సొంత అభివృద్ధి, కెరీర్ డెవలప్‌మెంట్, గొంతుకోత పోటీ, ధనార్జన, వ్యక్తిగత వినోదం, విలాసం వంటి సంకుచిత విలువలకు మాత్రమే యువత పెద్ద పీట వేస్తున్న తరుణంలో, కొంతమంది సాధారణ యువత ఇందుకు భిన్నంగా తమ చుట్టూవున్న సమాజం, దానిలోని పేద, బలహీన, పీడిత, తాడిత జనానీకం, వారి బాధలు, పర్యావరణం, వనరుల సంరక్షణ, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై అవగాహనతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తున్నారు అంటే ఆశ్చర్యమే.

బాషా మెమోరియల్ ట్రస్ట్ 2012లో విశాఖజిల్లా, అనకాపల్లి పట్టణంలో కొంతమంది యువ సామాజిక కార్యకర్తలచే ఏర్పాటు చేయబడి, గత 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఉత్తమ యువ సామాజిక కార్యకర్తకు పురస్కారం లేక బాషా మెమోరియల్ అవార్డును ప్రధానం చేస్తుంది ఈ యేడాదికి సంబంధించిన ప్రధానోత్సవం 17.7.2016 తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ అనకాపల్లిలోని వివేకానంద ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ సన్మాన సభకు ముఖ్య అతిధిగా ప్రముఖ పౌర హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ జి. హరగోపాల్ విచ్చేశారు. అలాగే ప్రజాస్వామ్య రచయిత్రుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డా॥కె.ఎస్. మల్లేశ్వరి, అసోసియేషన్ ఫర్ ఇండియాస్ డెవలప్‌మెంట్ సంఘం నుండి శ్రీ కిరణ్ విస్సా మరియు ఆదివాసీ హక్కుల పోరాట కార్యకర్త ఎ.పి.వి.వి.యు రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.ఎస్. అజయ్‌కుమార్ ప్రధాన వక్తలుగా హాజరైనారు. బాషా మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ బి. చక్రధర్ సభకు సమన్వయకర్తగా వ్యవహరించగా, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సభ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. భాషా తల్లిదండ్రులు, బంధువులు, ట్రస్టు సభ్యులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు వంద మందికి పైగా దీనిలో పాల్గొన్నారు.

**అవార్డు లక్ష్యం మరియు నేపథ్యం :**

మన సమాజంలో ఆదర్శవ్యక్తులు అనగానే ఒక ఉన్నత లేక మెజారిటీ వర్గానికి, సామాజిక నేపథ్యానికి చెందినవారో, లేదంటే ఏవో పెద్ద పెద్ద ఉద్యమాల నుండి వచ్చినవారో మాత్రమేననే ఒక అపోహ వుంది. మన అనుభవాలను బట్టి చూస్తే, ఇది చాలా సందర్భాలలో నిజం కూడా కావచ్చు. పైగా ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో, వ్యక్తిగత స్వార్థం, సొంత అభివృద్ధి, కెరీర్ డెవలప్‌మెంట్, గొంతుకోత పోటీ, ధనార్జన, వ్యక్తిగత వినోదం, విలాసం వంటి సంకుచిత విలువలకు మాత్రమే యువత పెద్ద పీట వేస్తున్న తరుణంలో, కొంతమంది సాధారణ యువత ఇందుకు భిన్నంగా తమ చుట్టూవున్న సమాజం, దానిలోని పేద, బలహీన, పీడిత, తాడిత జనానీకం, వారి బాధలు, పర్యావరణం, వనరుల సంరక్షణ, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై అవగాహనతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తున్నారు అంటే ఆశ్చర్యమే. అయితే ఇటువంటి సాధారణ యువత ఆదర్శప్రాయులు (రోల్ మోడల్స్) ఎందుకు కాకూడదు? నిజానికి ఇటువంటి విలువలు కలిగిన యువత నేటి సమాజానికి చాలా అవసరం.

కడవలోని నీరు, కదలని పాము, పడగతోని ఆడుతుంది? (దీపం)

కాబట్టి అటువంటి వారిని గుర్తించి, ప్రోత్సహించడం ద్వారా మిగిలిన వారికి వీరిని రోల్ మోడల్స్ గా చూపించాలనే లక్ష్యంతో, 2012 సం॥లో అనకాపల్లి పట్టణంలోని బాషాతో సహా, మరి కొంతమంది యువ సామాజిక కార్యకర్తలంతా అనుకొన్నారు. “యువత’ అనగానే మనకు కనిపించే దృశ్యం, బాధ్యతారాహిత్యం, పెద్ద లంటే గౌరవం లేకపోవడం, అమ్మాయిలను ఏడిపిస్తూ అల్లరి చిల్లరిగా తిరగడం, సినిమాలు, క్రికెట్, ఇంటర్నెట్, చెడు అలవాట్లు. ఇందుకు భిన్నంగా సామాజిక సమస్యలు పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషిచేయడం నిజంగా అభినందనీయం. చుట్టుప్రక్కల అటువంటి ప్రయత్నాలను చేస్తున్న యువతను గుర్తించి, ప్రతి సంవత్సరం ఒకరికి ఉత్తమ యువ సామాజిక కార్యకర్త పురస్కారం అందించాలని నిర్ణయించుకొన్నారు.

ఈ నేపథ్యంలో, దురదృష్టవశాత్తూ ఇదే సంవత్సరం బాషా అకస్మాత్తుగా అశువులు బాసారు. ఒక సగటు మనిషిగా తన వృత్తి తాను చేసుకొంటూ, తన భార్యాబిడ్డలను, తల్లిదండ్రులను పోషించుకొంటూనే, తనకు సమయం దొరికినప్పుడల్లా చుట్టూవున్న అన్ని వర్గాల పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాయం అందించి, సమాజ సంక్షేమం కోసం చివరి వరకూ తపించిన, పిన్న వయస్సులో మరణించిన, ఒక మైనారిటీ వర్గానికి చెందిన, లౌకికవాది, సామాజిక సేవా కార్యకర్త, తమలో ఒకడైన తమ మిత్రుడు, “షేక్ మోక్తార్ బాషా” నేటి యువతకు నిజమైన ఆదర్శప్రాయుడని మిగిలిన మిత్రబృందం భావించి, అతని పేరునే ఛారిటబుల్ ట్రస్టును 2012లో ఏర్పాటుచేసి, నాటి నుండి ఒక ఉత్తమ యువ సామాజిక కార్యకర్తకు “బాషా స్మారక పురస్కారాన్ని” అందిస్తుంది. దీని క్రింద అవార్డు గ్రహీతకు ‘బాషా ట్రస్టు జ్ఞాపిక’ను మరియు రూ. 25,000 నగదు బహుమానాన్ని ఇస్తారు. దీన్ని సభ్యులు చందాలు వేసుకొని అందిస్తున్నారు.

**అవార్డు గ్రహీత :** ప్రస్తుత సంవత్సరానికి (2015-16) పురస్కార గ్రహీతగా ఎంపిక చేయబడిన **బి. కొండల్** హైదరాబాదుకు చెందినవారు. దాదాపు గత రెండు దశాబ్దాలకు పైబడి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రోజు రోజుకూ తీవ్రతరమవుతున్న ఎక్కువ కుటుంబాలను ప్రభావితం చేస్తున్న సమస్య రైతు ఆత్మహత్యలు. ఇలా ఆత్మహత్యలు చేసుకొన్న రైతు కుటుంబాల్లో, మిగిలిన కుటుంబ సభ్యులు ముఖ్యంగా వితంతువులైన స్త్రీలు, ముసలి తల్లిదండ్రులు, వారి చిన్న పిల్లలు ఎదుర్కొనే సామాజిక, ఆర్థిక ఇబ్బందులు, ఋణదాతల నుండి వేదింపులు అన్నీ ఇన్నీ కావు. ఇటువంటి కుటుంబాలకు అండగా నిలచి వారికి మానసిక ధైర్యాన్ని, ఆర్థిక సహాయ సహకారాలను అందించడంలో **కొండల్** నిర్విరామ కృషి చేస్తున్నారు.

కొండల్ గురించి వక్తలు మాట్లాడుతూ, ఆత్మహత్య చేసుకొన్న ఎన్నో రైతు కుటుంబాలకు ప్రభుత్వం (తెలంగాణా) నుండి నష్టపరిహారం ఇప్పించేందుకు వారిచే ధరఖాస్తులు చేయించడం దగ్గర నుండి అవసరమైన ధృవ పత్రాలను ఇప్పించడం, ఆయా కార్యాలయాలకు తీసుకొని వెళ్ళడం, అవసరమైన ప్రభుత్వ ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థలతో బాధితులను అనుసంధానం చేయడం, అవసరమైనప్పుడు బాధితులతో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం, మెమోరాండంలు సమర్పించడం ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అలాగే నష్ట పరిహారపు జి.ఓ. (G.O.) విడుదల, అమలు విషయంలో కొండల్ పాత్ర కీలకమైనదని చెప్పవచ్చు. అలాగే ప్రవాస భారతీయుల సహాయంతో బాధిత కుటుంబాల పిల్లలను దత్తత తీసుకొని, వారి చదువులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈయన సమస్యతో ఎంతగా మమేకం అయ్యారంటే రాష్ట్రంలో ఈ సమస్యకు సంబంధించి, ఎన్.జి.ఓ.ల దగ్గర నుండి, ప్రభుత్వం, కమిటీలతో సహా అవి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నా సమస్య వివరాలను, సలహాలను గ్రహించడానికి ఒకే ఒక రిసోర్స్‌పర్సన్‌గా



**“యువత’ అనగానే మనకు కనిపించే దృశ్యం, బాద్యతారాహిత్యం, పెద్దలంటే గౌరవం లేకపోవడం, అమ్మాయిలను ఏడిపిస్తూ అల్లరి చిల్లరిగా తిరగడం, సినిమాలు, క్రికెట్, ఇంటర్నెట్, చెడు అలవాట్లు. ఇందుకు భిన్నంగా యువత సామాజిక సమస్యలు పేదల సంక్షేమం, అభివృద్ధికి కృషిచేయడం నిజంగా అభినందనీయం.**

ఉన్నారు అంటే అతిశయోక్తి కాదు.  ఈయన క్రమం తప్పకుండా ప్రతీ మూడు నెలలకొకసారి చొప్పున ఇప్పటికి 48 సార్లు రక్తదానం చేసిన ఒక గొప్ప మానవతావాది. బి. కొండల్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేయడం వల్ల దీనికి మరింత విలువ సంతరించుకొందని అభిప్రాయ పడ్డారు.

అలాగే గతంలో ఈ అవార్డును అందుకున్న నలుగురు యువ కార్యకర్తలు – సమాచార హక్కు చట్టం అమలుపై పనిచేస్తున్న రాకేష్ (2011–12), ఖమ్మంజిల్లాలో వలస ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం వీరి భాషను సహితం నేర్చుకొని, వారితో మమేకమై పనిచేస్తున్న వెంకటేష్ (2012–15), ఉపాదిహామీ పథకంలోని కూలీల హక్కులు, సమస్యలు పరిష్కారం కొరకు పనిచేస్తున్న టి. నిర్మల (2013–14) మహబూబ్‌నగర్ జిల్లా గట్టుమండలానికి చెందిన తెలంగాణా రాష్ట్రములోని 3 గ్రామాలను దత్తత తీసుకొని, వాటి సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్న సురేష్ (2014–15) కొండల్‌ను అభినందిస్తూ వీడియో సందేశాలను పంపారు. ఈ అవార్డు తమ పనికి ఒక గుర్తింపును ఇవ్వడమే కాకుండా తమలో మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని, పట్టుదలను పెంచిందని, క్షేత్రస్థాయి సామాజిక కార్యకర్తలకు ఇది ఒక మంచి ప్రోత్సాహమని దీనికి ఈ సంవత్సరం కొండల్ లాంటి ఒక మంచి కార్యకర్తను ఎంపిక చేయడం సంతోషంగా వుందని వారు తెలిపారు.

**వక్తల సందేశాలు : సామాజిక మార్పు – సాహిత్యం పాత్ర :** ప్రజాస్వామ్య రచయిత్రుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డా॥ కె.ఎన్. మల్లేశ్వరి – కళ, కళ కోసమే తప్పా సమాజ శ్రేయస్సు కొరకు కాదని నమ్మే రోజులు పోయాయి. సాహిత్యం లేక రచనలతో సహా కళలన్నిటి అంతిమ లక్ష్యం సమాజ సంక్షేమమేనని విశ్వసించే వర్గం నేడు బాగా పెరిగింది. పురాణ కవిత్వమునకో, భావ కవిత్వమునకో రచన పరిమితం కాకుండా సామాజిక జీవన స్థితిగతులను, ముఖ్యంగా పేద, బలహీన, అణగారిన, మైనారిటీ వర్గాల జీవన సమస్యలను వెలుగులోనికి తేవడం ద్వారా వాటి పరిష్కారానికి తోడ్పడగలగాలి. అటువంటి వ్యక్తులు, సమూహాల మధ్య సంబంధాలు పెంపొందాలి. క్షేత్ర స్థాయి సామాజిక కార్యకర్తలకు ఇది ఒక మంచి ప్రోత్సాహకరం.  నేటి కంప్యూటర్ యుగంలో ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వల్ల యువతకు నష్టాలు మాత్రమే కాకుండా కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. సామాజిక సంక్షేమం కొరకు పాటుపడే భాషా మెమోరియల్ ట్రస్టు వంటి యువత సామాజిక సంబంధాలను పెంపొందించుకొని, మరికొంత మందిని తమదారిలోనికి తీసుకొని రావడానికి, వారిని ఒక త్రాటిపైకి తేవడానికి ఇది ఎంతో చక్కని సాధనం. నిజానికి నేటి అవార్డు గ్రహీత కొండల్, చక్రధర్‌ల మధ్య పరిచయానికి ఇదే మూలం. నేటి విద్యార్థుల్లో యువతలో సాహిత్యాభిలాషను పెంచి, తద్వారా సామాజిక స్పృహను కలిగించి వారిని సామాజిక సమస్యల పరిష్కారానికి ఉద్యమింపచేసే దిశగా ప్రయత్నాలు జరగాలి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు సామాజిక ఉద్యమాలు, ఉపన్యాసాలు, సభలు, రచనలు సంబంధిత మేధావులు అన్నీ హైదరాబాదులోనే కేంద్రీకృతమయ్యాయని చెప్పాలి. అది నెమ్మదిగా అనకాపల్లి వంటి చిన్న చిన్న పట్టణాలకు వ్యాపించడం, అలాంటి ప్రయత్నాలు ఇక్కడ మొదలు కావడం ఒక ఆశావహ మార్పు అనాలి. ఇప్పటి వరకూ జరిగిన అవార్డు ఎంపిక ఎంతో నిబద్ధతతో జరిగినట్లు తెలుస్తుంది. సాధారణంగా అవార్డులు ఏవైనా మొదట్లో ఎంతో స్పష్టమైన లక్ష్యాలతో, నిబద్ధతతో ఉన్నప్పటికీ, కాల క్రమంలో వాటి స్థాయి, ప్రాధాన్యత, విస్తృతి పెరిగే కొద్దీ వాటిపై రకరకాల ఒత్తిడులు, ప్రభావాలు పనిచేయడం మొదలవుతుంది. ఈ విషయంలో జ్యూరీ ఎప్పటికీ, ఇప్పటిలానే తన నిబద్ధతను కొనసాగించగలరని ఆశిస్తూ, స్థానిక యువత ప్రయత్నాలను అభినందించారు.



ఈ అవార్డు తమ పనికి ఒక గుర్తింపును ఇవ్వడమే కాకుండా తమలో మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని, పట్టుదలను పెంచిందని, క్షేత్రస్థాయి సామాజిక కార్యకర్తలకు ఇది ఒక మంచి ప్రోత్సాహమని దీనికి ఈ సంవత్సరం కొండల్ లాంటి ఒక మంచి కార్యకర్తను ఎంపిక చేయడం సంతోషంగా వుందని వారు తెలిపారు.

నేటి కంప్యూటర్ యుగంలో ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వల్ల యువతకు నష్టాలు మాత్రమే కాకుండా కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. సామాజిక సంక్షేమం కొరకు పాటుపడే భాషా మెమోరియల్ ట్రస్టు వంటి యువత సామాజిక సంబంధాలను పెంపొందించుకొని, మరికొంత మందిని తమదారిలోనికి తీసుకొని రావడానికి, వారిని ఒక త్రాటిపైకి తేవడానికి ఇది ఎంతో చక్కని సాధనం.

**దమ్మిడీ ముండకు యాగానీ క్షవరము**

**ఇది వ్యవసాయ సంక్షోభం కాదు, ముమ్మాటికీ రైతు సంక్షోభమే :** తెలుగు రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో చోటుచేసుకొన్న పరిణామాలు, ప్రభుత్వ విధానాల్లోని లోపాలు, రైతుల అవగాహనా రాహిత్యం, దీనికి సంబంధించి ప్రజల్లో రావలసిన మార్పులు వంటి వివిధ అంశాలపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్రకార్యదర్శి పి.ఎస్.అజయ్‌కుమార్ ప్రస్తావించారు. దేశంలో చిన్న, పెద్ద ప్రతి ఒక్కరికి ఆహారాన్ని అందించే రైతు ఆత్మహత్యలు చేసుకొంటుంటే, ఈ విషయంపై దృష్టి పెట్టవలసిన కనీస నైతిక బాధ్యత ప్రతి ఒక్కరి పైనా వుంది. దేశంలోని రైతులను ఆత్మహత్యల నుండి కాపాడలేని ప్రభుత్వం ఎక్కడో ఆఫ్రికాలోని రైతులకు సహాయం అందించుతాననడం, ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గాని ఎగురుతానన్నట్లుగా వుంది. చివరకు మన ఆదివాసీలు పండించే ఎంతో పౌష్టిక విలువలు కలిగిన సేంద్రియ పంటలైన పప్పు దినుసులు, రాజమా, చిరుకందులు వంటి వాటికి వేటికీ ప్రభుత్వం గిట్టుబాటు ధర, రవాణా, మార్కెట్టు ఏవీ కల్పించలేకపోతుంది.

చాలాసార్లు రాజకీయ నాయకులు, అధికారులు "వ్యవసాయ రంగం సంక్షోభంలో వుందని చెబుతుంటారు. నిజంగా ఏదైనా ఒక రంగం సంక్షోభంలో వున్నప్పుడు ఆ రంగంపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి బ్రతుకుతున్న వారందరూ ఆ ప్రభావానికి గురికావాలి. కానీ వాస్తవంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తయారుచేసే ఫ్యాక్టరీలు మొదలుకొని, వ్యవసాయ యంత్ర పరికరాలను ఉత్పత్తి చేసే పరిశ్రమలవరకూ ఏ ఒక్కరూ నష్టపోవడం లేదు. అలాగే వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే చిల్లర వర్తకులు, టోకు వర్తకులు, రైతుకు అప్పులిచ్చిన వడ్డీ వ్యాపారస్తులు, దళారులు వీరెవ్వరూ ఒక్కపైసా కూడా నష్టపోవడం లేదు. ఇంతమందిలో ఒక్క రైతు తప్పా ఏ ఒక్కరూ ఆత్మహత్య చేసుకొన్న సంఘటన ఒక్కటంటే ఒక్కటి కూడా మనకు కనిపించదు. కాబట్టి ఇది ముమ్మాటికీ రైతు సంక్షోభమే తప్పా, వ్యవసాయ సంక్షోభం కాదు. ఈ రైతు సంక్షోభానికి మార్కెట్టు పరపతి సంబంధమైన విధానపరమైన లోపాలు, దోపిడీ వ్యవస్థ, పాలనా వైఫల్యాలే మూల కారణం. హరిత విప్లవం పేరుతోనో, మరో పేరుతోనో ఎప్పుడూ ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలే తప్పా, గిట్టుబాటు ధరను కల్పించే ప్రయత్నాలు శూన్యం. ఉత్పత్తి ఒక్కటే కాదు, మార్కెట్టు అందుబాటు ముఖ్యం.

రైతులు కూడా ఆహారధాన్యాలతో కూడిన సంతులిత వ్యవసాయాన్ని విడిచిపెట్టి గ్రుడ్డిగా ధనార్జన ధ్యేయంతో వాణిజ్య వ్యవసాయం వెంట పరుగులు తీస్తున్నారు. సేంద్రియ విధానాలకు స్వస్తి చెప్పి, విషతుల్యమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు విచ్చలవిడిగా ఉపయోగిస్తూ, వ్యవసాయ ఖర్చులను అధికంగా పెంచుకోవడమే కాకుండా, భూసారాన్ని, ఆహారాన్ని విషతుల్యం చేసేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని ఛిద్రం చేయడంతోపాటు, క్రొత్త క్రొత్త చీడ పీడలకు నాంది పలుకుతున్నారు. ఉదాహరణకు ఒక ఇంటిలో బిడ్డ పుట్టి అతడు/ఆమె పెరిగి పెద్దవాడై ప్రయోజకుడిగా మారి, తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలంటే కనీసం ఒక 20 లేక 25 సంవత్సరాలు పడుతుంది. ఆ ప్రక్రియ ఒక క్రమ పద్ధతిలో జరగాలి. అలా కాకుండా 5 సం॥లకే పిల్లలు ప్రయోజకులు కావాలని, వారికి ఇవ్వాల్సిన ఆహారం చదువు ఒకేసారి ఇచ్చేస్తేనో, లేక బలానికి మందు బిళ్ళలు మింగిచేస్తేనో ఎంతో అనర్థం జరుగుతుంది. మన వ్యవసాయం పరిస్థితి కూడా అదే అయ్యింది. ఇకనైనా రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులను, ఆహార, వాణిజ్య పంటలతో కూడిన సంతులిత వ్యవసాయాన్ని పాటించి, వారి శ్రేయస్సుతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కూడా పెంపొందించాలి. అలాగే సమాజంలోని యువత ఎక్కువ మంది వ్యవసాయ కుటుంబాల నుండి వచ్చినవారే కనుక, మన చుట్టూవున్న మనుష్యులు, పరిసరాలు, సమస్యలపై దృష్టిపెట్టి, వాటి పరిష్కారానికి ప్రయత్నించినప్పుడే ఈ సమాజం పదికాలాలపాటు మనగలుగుతుంది అని ఆయన అభిప్రాయపడ్డారు.



**– ఎల్. మల్లిక్**

*(తరువాయి భాగం... వచ్చే సంచికలో)*

వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే చిల్లర వర్తకులు, టోకు వర్తకులు, రైతుకు అప్పులిచ్చిన వడ్డీ వ్యాపారస్తులు, దళారులు వీరెవ్వరూ ఒక్కపైసా కూడా నష్టపోవడం లేదు. ఇంతమందిలో ఒక్క రైతు తప్పా ఏ ఒక్కరూ ఆత్మహత్య చేసుకొన్న సంఘటన ఒక్కటంటే ఒక్కటి కూడా మనకు కనిపించదు. కాబట్టి ఇది ముమ్మాటికీ రైతు సంక్షోభమే తప్పా, వ్యవసాయ సంక్షోభం కాదు.

రైతులు కూడా ఆహారధాన్యాలతో కూడిన సంతులిత వ్యవసాయాన్ని విడిచిపెట్టి గ్రుడ్డిగా ధనార్జన ధ్యేయంతో వాణిజ్య వ్యవసాయం వెంట పరుగులు తీస్తున్నారు. సేంద్రియ విధానాలకు స్వస్తి చెప్పి, విషతుల్యమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు విచ్చలవిడిగా ఉపయోగిస్తూ, వ్యవసాయ ఖర్చులను అధికంగా పెంచుకోవడమే కాకుండా, భూసారాన్ని, ఆహారాన్ని విషతుల్యం చేసేస్తున్నారు.






# పరిచయ్, పాడేరు విభాగం కార్యక్రమాల నివేదిక

లయ సంస్థకు చెందిన యువత మరియు మహిళా సాధికారత విభాగం (పరిచయ్) పాడేరు ప్రాంతంలో ఈ మూడు నెలల కాలంలో చేపట్టిన ముఖ్య కార్యక్రమాలపై నివేదిక.

**ఉపాధి హామీ పథకం :** ఇతర చోట్లలాగే పాడేరు, హుకుంపేట, పెద బయలు మండలాల్లో కూడా ఉపాధి హామీ జాబు కార్డులు గతంలో జారీచేయబడిన తరువాత ఆయా ఆదివాసీ కుటుంబాలలో అవివాహితులైన చాలా మంది పెళ్ళిళ్లు జరిగి, క్రొత్త కుటుంబాలు ఏర్పడ్డాయి, అలాగే జాబు కార్డులు జారీచేసే నాటికి ఆయా కుటుంబాలలో మైనర్లుగా ఉన్నవారు ఇప్పుడు మేజర్లు అయ్యారు. అయితే వీరెవరికీ క్రొత్తగా కార్డులు మంజూరు చేయడంగానీ, మేజర్లయిన వారి పేర్లను తల్లిదండ్రుల జాబు కార్డుల్లో చేర్చడంగానీ ఈ మధ్యకాలంలో జరుగలేదు. దీని వల్ల వివాహితులైన పిల్లలు ఇప్పటికీ తమ తల్లిదండ్రుల జాబు కార్డులపైనే పనికి వెళ్లాల్సి వస్తుంది, అంటే ఆ 100 రోజులనే పంచుకోవలసి వస్తుంది. అలాగే మేజర్లయిన చాలా మంది యువతకు పని లభించడం లేదు. మొత్తం మీద, తమకు అవకాశం ఉండి కూడా, పని దినాలను, ఆదాయాన్ని కోల్పోతున్న ఆదివాసీల సంఖ్య ఇక్కడ చాలా ఎక్కువే వుంది. కాబట్టి ఈ మూడు మండలాల్లో ఇలా నష్టపోతున్న వారిని గుర్తించి, క్రొత్త జాబు కార్డులు మంజూరు మరియు మేజర్ల పేర్ల నమోదు కొరకు వారిచే ధరఖాస్తులను పెట్టించి, ఫాలో–అప్‌గా ర్యాలీలు, విజ్ఞాపనలు, సబ్–కలెక్టరుకు ఫిర్యాదులు వంటివి అనేకం చేపట్టిన ఫలితంగా వారందరికి న్యాయం జరిగింది, వారిలో చాలా మందికి జాబు కార్డులు మంజూరయ్యాయి. అలాగే మేజర్ల పేర్లు నమోదయ్యాయి. వారంతా ఇప్పుడు ఉపాధి పనులకు వెళుతూ, లబ్ధిపొందుతున్నారు. గ్రామాలవారీగా వారి వివరాలు :

ఇతర చోట్లలాగే పాడేరు, హుకుంపేట, పెద బయలు మండలాల్లో కూడా ఉపాధి హామీ జాబు కార్డులు గతంలో జారీచేయబడిన తరువాత ఆయా ఆదివాసీ కుటుంబాలలో అవివాహితులైన చాలా మంది పెళ్ళిళ్లు జరిగి, క్రొత్త కుటుంబాలు ఏర్పడ్డాయి, అలాగే జాబు కార్డులు జారీచేసే నాటికి ఆయా కుటుంబాలలో మైనర్లుగా ఉన్నవారు ఇప్పుడు మేజర్లు అయ్యారు.

**క్రొత్త జాబు కార్డులు పొందినవారు :**

| మండలం పేరు | గ్రామ పంచాయితీలు | ఆవాస గ్రామాలు | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|---|---|
| పాడేరు | కుజ్జలి | గొర్రెలగొంది | 10 |
| | ” | రాములపుట్టు | 15 |
| | తుంపాడ | గెడ్డంపుట్టు | 30 |
| హుకుంపేట | ఓల్డా | జాంగ్రంపుట్టు | 26 |
| | రంగశీల | రంగశీల | 10 |
| | మెట్టజోరు | రంగపల్లి | 30 |

| మండలం పేరు | గ్రామ పంచాయితీలు | ఆవాస గ్రామాలు | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|---|---|
| పెదబయలు | అడుగులపుట్టు | అడుగులపుట్టు | 30 |
| | అరడికోట | చుట్టుమెట్ట | 18 |
| | ” | చెరువు వీధి | 10 |
| | ” | కాగువలస | 8 |
| | | మొత్తం | 187 |

గాలికి కరుగుతుంది, నిప్పుకు మండుతుంది కానీ, నీటికి నానదు? (కర్పూరం)

క్రొత్తగా పేర్లు (మేజర్ల) నమోదైనవారి వివరాలు

| మండలం పేరు | గ్రామ పంచాయితీలు | ఆవాస గ్రామాలు | లబ్ధిదారుల సంఖ్య |
|---|---|---|---|
| పాడేరు | కుజ్జలి | కుజ్జలి | 28 |
| | ” | గొర్రెలగొంది | 5 |
| | ” | రాములపుట్టు | 35 |
| | తుంపాడ | గెడ్డంపుట్టు | 11 |
| | ” | బైల వీధి | 10 |
| | జి. కొత్తూరు | జి. కొత్తూరు | 5 |
| హుకుంపేట | ఓల్డా | పెదపాడు | 10 |
| | ” | నిమ్మలపాడు | 21 |
| | ” | తీగలవలస | 5 |
| | ” | జాంగ్రంపుట్టు | 12 |
| | ” | ఓల్డా | 15 |
| | రంగశీల | రంగశీల | 20 |
| పెదబయలు | అడుగులపుట్టు | వద్దేపుట్టు | 8 |
| | ” | కొత్తపుట్టు | 12 |
| | ” | తమరాడ | 25 |
| | అరడికోట | చెరువువీధి | 20 |
| | ” | కాగువలస | 21 |
| | | మొత్తం | 263 |

**జాంగ్రంపుట్టులో గ్రామ సమావేశం :**

హుకుంపేట మండలం, ఓల్టా పంచాయతీ జాంగ్రంపుట్టు గ్రామంలో 15-8-2016 తేదీన సంస్థ ఆధ్వర్యంలో ఒక గ్రామ స్థాయి సమావేశం నిర్వహించబడింది. దీనికి జాంగ్రంపుట్టు, పిడిరాయి మరియు నిమ్మలపాడు గ్రామాల నుండి 'పెసా' (PESA) సభ్యులు, వైస్-సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు, స్థానిక సంస్థ (సి.బి.ఒ.)ల కార్యకర్తలు, అలాగే గ్రామ ప్రజలు హాజరయ్యారు. దీనిలో భాగంగా సభ్యులు చట్టాల అమలు నుండి ఆచార సంప్రదాయాల వరకు వివిధ గ్రామ సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం ఆదివాసీ ప్రజల కోసం పంచాయితీ రాజ్ చట్టం (పెసా), అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం అనేక చట్టాలు తెచ్చింది. కానీ ఇవేవీ సక్రమంగా అమలు జరగడం లేదు. ఇందుకు ప్రజల అవగాహనా రాహిత్యం, అధికారుల నిర్లక్ష్యం, ముఖ్య కారణాలు. మరో ప్రక్క ఆదివాసీ కుటుంబ వ్యవస్థ, జీవన విధానం, ఆచార సంప్రదాయాలు - ఇళ్ల నిర్మాణం, ఆహారం, కట్టుబొట్టు, పండుగలు, పండించే పంటలు, పద్ధతులు, ఐక్యమత్యం, రాజకీయాలు, అన్నిటిలో మార్పులు వస్తున్నాయి. ఈ మార్పులలో మంచి, చెడు రెండూ ఉన్నాయి. వీటి పట్ల అవగాహన పెంచుకొని, మంచివైపు పయనించాల్సిన అవసరం వుంది. ఉదాహరణకు యువతలో అక్షరాస్యత, చదువులు పెరుగుతున్నాయి. కానీ వారు తమ సొంత సమాజానికి, ప్రజలకు దూరం అవుతున్నారు. చదువుకున్న వాళ్ళు వ్యవసాయం చేయడానికి ఇష్టపడడం లేదు. నిజానికి చదువుకున్న తెలివైన వాళ్లు వ్యవసాయం చేస్తే మంచి లాభాలు వస్తాయి. యువతలో దురలవాట్లు పెరిగిపోతున్నాయి. ఆదివాసీ సంస్కృతి క్షీణిస్తుంది. చివరకు ఆదివాసీ గుర్తింపు కూడా పోయే పరిస్థితి వుంది. ఆదివాసీల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని గ్రామ స్థాయిలో ఏది మంచో, ఏది చెడో నిర్ణయించుకోవాలి, ఈ విషయంలో గ్రామపెద్దలు, నాయకులు యువత అంతా కలసి కృషి చేయాల్సి వుంది. ఇందుకు ఈ విధమైన సమావేశాలను తరచూ ఏర్పరచుకోవాలని తగిన నిర్ణయాలు ఉమ్మడిగా తీసుకొని, అమలు జరపాలని సభ్యులు భావించారు. ఈ విషయంలో సంస్థ అందిస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు.

(మిగిలిన భాగం 3వ పేజిలో....)

**ఆదివాసీ కుటుంబ వ్యవస్థ, జీవన విధానం, ఆచార సంప్రదాయాలు - ఇళ్ల నిర్మాణం, ఆహారం, కట్టుబొట్టు, పండుగలు, పండించే పంటలు, పద్ధతులు, ఐక్యమత్యం, రాజకీయాలు, అన్నిటిలో మార్పులు వస్తున్నాయి. ఈ మార్పులలో మంచి, చెడు రెండూ ఉన్నాయి. వీటి పట్ల అవగాహన పెంచుకొని, మంచివైపు పయనించాల్సిన అవసరం వుంది.**






## మృతదేహ దాన ఉద్యమం

"పుట్టినవాడు మరణించక తప్పదు" అని హైందవమతంలోని కర్మసిద్ధాంతం బోధిస్తుంది. మనిషి మరణంలో ఎన్నో ఆచార వ్యవహారాలు మరెన్నో మూఢనమ్మకాలు, ఇంకెన్నో చాదస్తాలు ముడిపడి ఉన్నాయి. ముఖ్యంగా మన దేశంలో, మన సంస్కృతిలో, మన ఇళ్ళల్లో చావు గురించి మాట్లాడడానికి ఎవరూ ఇష్టపడరు సరికదా, భయపడతారు. అదొక అశుభమని తలుస్తారు. శవాన్ని చూస్తే పక్కకు తప్పుకుంటారు. శవం దగ్గరకు వెళ్ళివచ్చాక తలారా స్నానం చేస్తే కానీ ఇంటిలోకి వెళ్ళరు. ఇలాంటి ఒక సంస్కృతిలో పుట్టిన ఎవరినైనా "మీరు మరణించాక మీ శరీరాన్ని వైద్య పరిశోధనలకు ఇవ్వండి" అంటూ, అందులోనూ ఒక మహిళ నిర్భయంగా అడగడమంటే నిజంగా అదొక సాహసమే. అటువంటి ఒక ఉద్యమాన్ని ప్రారంభించి, గొప్పగా నడిపిస్తున్నారు గూడురు సీతామహాలక్ష్మి.

'మరణానంతరం మీ దేహాన్ని పదిమంది ప్రాణాలు నిలపడానికి ఉపయోగించండి, తద్వారా మరణించినా జీవించండి' అంటోంది ఈ ఉద్యమం. చాలావరకు ఉద్యమాలను ప్రారంభించేది... వాటిని సంరక్షించుకునేది స్త్రీలేనని చెప్పవచ్చు. స్త్రీలు నడిపే ఉద్యమాలు విఫలమయిన దాఖలాలు చరిత్రలో అంతగా లేవు. అందుకు 'అవయవదాన ఉద్యమం' లేక మానవ మృతదేహ దాన ఉద్యమం కూడా ఒక మంచి ఉదాహరణ.

ఉద్యమాలన్నీ నీరుగారిన ప్రస్తుత గ్లోబలైజేషన్ యుగంలో సహితం ఒక సజీవ ఉద్యమంలా ముందుకొచ్చింది 'అవయవ దాన ఉద్యమం'. మరణంలో ఎన్నో సంస్కారాలు పెదకర్మ... చినకర్మ... పిండ ప్రదానాలు, దానాలు అనేకం ఉంటాయి. "స్వతంత్రదేశంలో చావు కూడా పెళ్ళి లాంటిదే బ్రదరూ" అంటూ ఒక సినీ కవి పేదవాళ్ళ బాధల్ని వ్యంగ్యంగా వర్ణిస్తాడు. సామాన్య ప్రజలను అప్పులపాలు చేయడంలో ఇతర కారణాలే కాదు, చావు కూడా ప్రధానపాత్రే పోషిస్తుంది.

'మరణానంతరం
మీ దేహాన్ని పదిమంది
ప్రాణాలు నిలపడానికి
ఉపయోగించండి, తద్వారా
మరణించినా జీవించండి'
అంటోంది ఈ ఉద్యమం.
చాలావరకు ఉద్యమాలను
ప్రారంభించేది... వాటిని
సంరక్షించుకునేది స్త్రీలేనని
చెప్పవచ్చు. స్త్రీలు నడిపే
ఉద్యమాలు విఫలమయిన
దాఖలాలు చరిత్రలో
అంతగా లేవు.



అయితే గూడూరు సీతామహాలక్ష్మి ప్రారంభించిన దేహ దాన ఉద్యమంలో ఎవరైతే తమ శరీరాన్ని దానం చేస్తారో వారి దేహం, మరణానంతరం ట్రస్ట్ ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లో సగౌరవంగా (రాచ మర్యాదలతో) 'మెడికల్ కాలేజీ'కి తరలించబడుతుంది.

గూడూరి సీతామహాలక్ష్మి, విశాఖనగరంలోనే కాదు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో ఎక్కడైనా పరిచయం అక్కరలేని ఒక సామాజిక ఉద్యమకారిణి. ఈమె ప్రారంభించిన ఉద్యమం భిన్నమైనది. మానవచరిత్ర ఎన్నో వైవిధ్యమైన ఉద్యమాలను చూసింది. సీతామహాలక్ష్మి ప్రారంభించిన ఉద్యమం కూడా ఒక విభిన్నమైన, ఉన్నతమైన ఉద్యమమేనని చెప్పాలి. ఏ

**పప్పులో ఉప్పు వేసేటప్పుడు చెప్పేయమంటే, చెప్పు వేసి తీసి అత్తకు అంచుకు పెట్టిందట**

ఉద్యమమైనా ఆకాశంలోంచి ఊడిపడదు. మానవాళి మేలుకోరే సహృదయుల ఆలోచనల్లోంచే పుడుతుంది. ఆలోచన, ఆచరణ సముపాళ్ళలో ఉన్న ఉద్యమం రాణిస్తుంది.

సీతామహాలక్ష్మి అక్టోబర్ 1, 1962 సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లా 'ఉండి' గ్రామంలో జన్మించింది. తండ్రి శిష్యరికంలో పొలం పనులు సైతం నేర్చారు. హైస్కూలు చదువు 'ఉండి' గ్రామంలోనూ, ఇంటర్మీడియట్ విద్య ఆచంట గవర్నమెంట్ కాలేజిలోనూ అభ్యసించారు. 1983లో బి.ఎ. పట్టభద్రురాలై 'ఉండి' హైస్కూల్‌లోనే టీచరుగా జీవితం ప్రారంభించారు. తల్లితండ్రులిచ్చిన స్వేచ్ఛాస్వతంత్రాల వల్ల వామపక్ష భావజాలం, హేతువాద సిద్ధాంతాలు అలవడ్డాయి. ఈమెకు చిన్నప్పటి నుండే సేవా దృక్పథం అలవాటైంది. తొమ్మిదో తరగతి చదువుతుండగానే హేతువాద సంఘంలో సభ్యత్వం తీసుకున్నారామె. చదువు పూర్తి చేసి ఉపాధ్యాయవృత్తి చేపట్టిన తరువాత కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపారు.

ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు పర్యటించి, కులవ్యవస్థ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. 1983లో భీమవరంలో అభ్యుదయ మహిళాసంఘం, విజయవాడలో చైతన్య మహిళాసంఘం, గోపాలపట్నంలో మైత్రి మహిళా సంఘం ఏర్పాటు చేసి కులనిర్మూలనా పోరాటంలో పలువురు మహిళలను భాగస్వాములను చేసారు. 1990లో ఏర్పాటైన కుల నిర్మూలనా పోరాటసమితి కార్యనిర్వాహక కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు.

తాను కులాంతర వివాహం చేసుకోవడమే కాక తన పిల్లలకూ కులాంతర వివాహం చేసారు. అభ్యుదయ వివాహ వేదిక ద్వారా ఇప్పటివరకూ రెండువందల కులాంతర వివాహాలు జరిపించారు. కారంచేడులో దళితుల పక్షాన ఉద్యమం సాగించారు, అరెస్ట్ చేసిన దళితుల విడుదల కోసం రాజధానిలో ధర్నాచేసి అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ. రామారావు గారికి తన డిమాండ్లను వినిపించి ఒప్పించారు. సీతామహాలక్ష్మి హేతువాదలక్ష్మిగా ప్రాచుర్యం పొందారు.

స్త్రీలను తమ దీనమైన పరిస్థితి నుంచి రక్షించి వారి అవసరాలను తీర్చడంలో అనుసరించాల్సిన మార్గాలను సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర నుంచి బాగా గ్రహించిన సీతామహాలక్ష్మి మన సమాజంలోని స్త్రీల అనర్థాలకి మూలకారణం అవిద్య, పేదరికమేనని అర్థం చేసుకున్నారు. నిరక్షరాస్యత నిర్మూలనకు నడుం బిగించారు. సావిత్రీబాయి పూలే జీవితం ఆమెలో కొత్త ఆలోచలను రేకెత్తించింది. స్త్రీలకు చదువు నిషిద్ధంగా భావించిన రోజుల్లోనే సావిత్రీబాయి పూలే చదువుకొని ఉపాధ్యాయినిగా మారి అనేకమంది ఆడపిల్లలను చదివించడం ఆమెకు చాలా స్ఫూర్తినిచ్చింది. అందుకే తాను సైతం అనాథలయిన పిల్లలను చేరదీసి చదివించడం ప్రారంభించారు. అలా ఇప్పటివరకు నూటయాభైమంది పిల్లలను చేరదీసి తమ పిల్లలతో సమానంగా ఉన్నత చదువులు చెప్పించారు.

ఆమె చేస్తోన్న పనులు నచ్చి భావసారూప్యత కలిగిన మిత్రులు ముందుకు వచ్చారు. అలా వారందరితో కలసి తనకు స్ఫూర్తి ప్రధాత అయిన సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ (స్పెక్ట్)ను 2009లో ప్రారంభించారు. 1992లో అనకాపల్లి మండలం గోపాలపురం, మూలపేట గ్రామాలలో వయోజన విద్యాకేంద్రాలను స్థాపించి ఎందరినో అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. ఆ తరువాత పెందుర్తి మండలానికి అక్షరాస్యతా ఉద్యమాన్ని విస్తరించి, దానికోసం పూర్తి నిబద్ధతతో పనిచేసారు. పేదప్రజలు మద్యానికి అలవాటుపడి తమ సంపాదన మొత్తం దుర్వినియోగం చేసుకొంటున్నారని గుర్తించిన ఈమె మద్యనిషేధం అమలుకు గ్రామాలలో చైతన్యకార్యక్రమాలు చేపట్టారు.

మారుమూల గ్రామాలలో దౌర్భాగ్య స్థితిలో ఉన్న పాఠశాలలను దత్తత తీసుకుని ప్రజల సహకారంతో వాటిని కార్పొరేట్ స్కూళ్ళ స్థాయికి తేవడం, ట్రస్టు ద్వారా పేద బాలికలను దత్తత చేసుకొని వారికి విద్యావకాశాలు కల్పించడం మొదలుపెట్టారు. పేదపిల్లలకు ఆమె మంచి అమ్మ, విశాఖపట్నంలోని ఆరిలోవ మురికివాడలో పిల్లలను చేరదీసి వారిని అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్ ద్వారా విద్యావంతులను చేసారు. ఆ హాస్టల్‌కి స్పెషల్ ఆఫీసర్‌గా ఉంటూ అప్పటి జిల్లా యంత్రాంగం



స్త్రీలను తమ దీనమైన పరిస్థితి నుంచి రక్షించి వారి అవసరాలను తీర్చడంలో అనుసరించాల్సిన మార్గాలను సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర నుంచి బాగా గ్రహించిన సీతామహాలక్ష్మి మన సమాజంలోని స్త్రీల అనర్థాలకి మూలకారణం అవిద్య, పేదరికమేనని అర్థం చేసుకున్నారు. నిరక్షరాస్యత నిర్మూలనకు నడుం బిగించారు.



మారుమూల గ్రామాలలో దౌర్భాగ్య స్థితిలో ఉన్న పాఠశాలలను దత్తత తీసుకుని ప్రజల సహకారంతో వాటిని కార్పొరేట్ స్కూళ్ళ స్థాయికి తేవడం, ట్రస్టు ద్వారా పేద బాలికలను దత్తత చేసుకొని వారికి విద్యావకాశాలు కల్పించడం మొదలుపెట్టారు. పేదపిల్లలకు ఆమె మంచి అమ్మ,

ప్రశంసలందుకున్నారు.

ఇలా పలు ఉద్యమాలలో నిమగ్నమైవున్న ఆమె జీవితాన్ని ఓ సంఘటన సమూలంగా మార్చి వేసింది. మూత్రపిండాల వ్యాధితో ఆమె తీవ్రంగా సతమతమయ్యారు. విశాఖపట్నంలోనూ, హైదరాబాదు నిమ్స్‌లోనూ వైద్యం నిమిత్తం తిరిగారు. మెరుగైన వైద్యం కోసం కోయంబత్తూరు వెళ్ళినపుడు అవయవాల కొరత వల్ల ఎంతమంది అల్లాడిపోతున్నారో అలాగే ఎనిమిదేళ్ళ బాలుడు తన కళ్ళముందే మరణించడం చూసి చలించిపోయారు.

అక్కడ నుంచి తిరిగివచ్చాక రెండేళ్ళపాటు తీవ్ర అధ్యయనం చేసారు. ముందుగా రక్తదానం, నేత్రదానం, మూత్రపిండాల దానం ఉద్యమాన్ని ప్రారంభించి చివరికి దానిని మృతదేహ దాన ఉద్యమంగా మార్చారు. శరీరదాతల కోసం ఆమె చేస్తోన్న ప్రచారాన్ని గుర్తించి ప్రముఖ రచయిత అవసరాల రామకృష్ణారావు తాను స్థాపించిన 'మృతదేహ దాతల సంఘాన్ని' సీతామహాలక్ష్మి స్థాపించిన 'ఆంధ్రప్రదేశ్ బాడీ డోనర్స్ అసోసియేషన్'లో విలీనం చేసారు. సీతామహాలక్ష్మే కాక ఆమె పిల్లలిద్దరూ ప్రశాంత్, ప్రజ్వల సైతం మరణానంతరం తమ శరీరాలను దానం చేస్తోన్నట్లు విల్లు రాసారు. 2008 అక్టోబర్ 9వ తేదిన భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా చారిత్రాత్మకమైన రీతిలో ఒకేసారి 35 మంది శరీరదాతలు తమ 'విల్లు' రాసి ఆంధ్రామెడికల్ కళాశాలకు సమర్పించటంలో ఈమె పాత్ర శ్లాఘనీయము. 2011 సంవత్సరంలో విశాఖపట్నంలో శరీరదాతల సంఘం ప్రథమ మహాసభ నుంచి ప్రారంభమయి, 2015 సంవత్సరంలో విజయవాడలో తృతీయ మహాసభ వరకూ 35 మందితో మొదలై వేలాదిమంది శరీర దాతలు ముందుకు వచ్చేలా ఆమె కృషి చేసారు.

తన కృషి, పోరాటంతో జీవన్‌ధాన్ ద్వారా పేదప్రజలు సైతం అవయవమార్పిడి ఆపరేషన్‌లు సులభంగా చేసుకోగలగాలని, అలాగే అవయవదానంపై చట్టం తీసుకురావాలనేది ఆకాంక్ష. ఇందుకోసం ఎం.పి.లు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులను నిరంతరం కలిసి విన్నవిస్తూంటారు. సోషల్ మీడియా, మీడియా, ప్రచురణలు, ఇలా ప్రతి అంశాన్నీ అవయవ, దేహదాన ఉద్యమ వ్యాప్తికి ఈమె వినియోగిస్తుంటారు.

సీతామహాలక్ష్మిగారి సామాజిక కృషిని గుర్తించిన అనేక సంస్థలు, టీవి చానళ్ళు, యూనివర్సిటీలు దాదాపు 30 రాష్ట్ర, జాతీయ అవార్డులు ఇచ్చి సత్కరించాయి. రంగవల్లి స్మారక పురస్కారం, టివీ 9 విశిష్ట మహిళా పురస్కారం, కందుకూరి వీరేశలింగం స్మారకపురస్కారం, కె.ఎన్. శాస్త్రి గాంధీ సెంటర్, ద అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ ఇలా ఎన్నో. బెంగుళూరు యూనివర్సిటీ డాక్టరేట్ బిరుదు ఇచ్చి గౌరవించింది.

"ఎంతకాలం జీవించామన్నది కాదు... ఎంత ఉపయోగకరంగా జీవించామన్నదే ముఖ్యం. చెట్లు, జంతువులూ తమ మరణానంతరం ఉపయోగపడుతున్నాయి. అలాగే మనిషి కూడా మరో మనిషికి అదీ తన మరణానంతరం ఎందుకు ఉపయోగపడకూడదు" అనే ఒక ఉన్నతమైన ఆలోచన, ఆచరణలను ప్రజల్లో పాదుకొల్పడానికి ముందుకు వచ్చి తన జీవితం అంకితం చేసారు. ఆమె మార్గంలో నేడు వందలాదిగా విద్యార్థులు, మహిళలు, ఇలా అన్ని వర్గాలవారూ అవయవదానంతో రోగుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారు.

మానవ సమాజం నిరంతరం ఒక ఉన్నత స్థితికి మార్పు చెందుతుంది. అలాంటి ఒక ఉన్నత స్థితికి హేతువాద దృష్టికి, మానవతా విలువల వ్యాప్తికి అవయవ, దేహదాన ఉద్యమం ఒక నిలువెత్తు సంకేతం. ఈ రకమైన మార్పుకు ప్రారంభం గూడూరు సీతామహాలక్ష్మి అని చెప్పవచ్చు. ఈమె ఈ తరానికి సజీవ స్ఫూర్తిప్రదాత. ఈమె కృషిని అభినందిస్తూ... ఈ ఉద్యమం మరింతగా వికసించాలని ఆంకాంక్షిస్తూ...



**– బి. హరి**

(వ్యంగ్య చిత్రకారుడు మరియు లఘు చిత్రాల రూపకర్త)

**2008 అక్టోబర్ 9వ తేదిన భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా చారిత్రాత్మకమైన రీతిలో ఒకేసారి 35 మంది శరీరదాతలు తమ 'విల్లు' రాసి ఆంధ్రామెడికల్ కళాశాలకు సమర్పించటంలో ఈమె పాత్ర శ్లాఘనీయము.**



**"ఎంతకాలం జీవించామన్నది కాదు... ఎంత ఉపయోగకరంగా జీవించామన్నదే ముఖ్యం. చెట్లు, జంతువులూ తమ మరణానంతరం ఉపయోగపడుతున్నాయి. అలాగే మనిషి కూడా మరో మనిషికి అదీ తన మరణానంతరం ఎందుకు ఉపయోగపడకూడదు" అనే ఒక ఉన్నతమైన ఆలోచన, ఆచరణలను ప్రజల్లో పాదుకొల్పడానికి ముందుకు వచ్చి తన జీవితం అంకితం చేసారు.**

**చంద్రంలో పక్షి జవ్వాజి పక్షి, ముక్కుతో బంగారం పట్టుకొని, తోకతో నీరు త్రాగుతుంది? (దీపం)**




## వార్తలు - విశేషాలు

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**అడ్డతీగల :** ది 9.8.2016 తేదిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం అడ్డతీగలలోని లయ స్వచ్ఛంధసేవా సంస్థ ఆధ్వర్యంలో జంగాలతోట గ్రామం, చామగెడ్డ గ్రామ పంచాయితీ, వై. రామవరం మండం నందు ఘనంగా నిర్వహించబడి సుమారు 100 మంది గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించటం జరిగింది. జర్తా లక్ష్మయ్యగారు, మాజీ వార్డు సభ్యులు మాట్లాడుతూ లయ సంస్థ వారు యింత మారుమూల గ్రామంలో కార్యక్రమం చేస్తునందుకు చాలా సంతోషిస్తున్నామనిస ఆదివాసీల్లో చాలా మందికి వారికంటూ ఒక రోజు వుందని తెలియదని, మీ ద్వారా వారికి తెలిసిందని చెప్పారు. ఆదివాసులు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు విద్య యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలని హక్కులు, చట్టాలు కోసం అవగాహన కలిగి వుండాలని చెప్పారు. లయ సంస్థ యువత మరియు మహిళా సాధికారత విభాగం ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఇ. గౌరిశంకర్ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, పి.ఇ.ఎస్.ఎ. (పెసా) చట్టం, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వీటిలో సమస్యలు పరిష్కార మార్గాలు వివరించి చెప్పారు. ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికార్లు చిత్తశుద్ధితో పనిచెయ్యాలని కోరారు. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రస్తుతం అంతరించిపోచున్నాయని, వాటిని పరిరక్షించు కోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎ. పద్మావతి, వనజ కార్యకర్తలు, కె. లోవకుమారి, ముచ్చాలమ్మ, వీరస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పాడేరు ప్రాంతం :** లయ, పాడేరు కార్యాలయం ఆధ్వర్యంలో ఆడారిమెట్ట గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరిగింది. సంస్థ ద్వారా ఇంతవరకూ శిక్షణలు పొందినవారు, గ్రామస్థాయి కార్యకర్తలు మరియు గ్రామ సంఘాల సభ్యులు (సి.బి.ఒ) దాదాపు 70 మంది కార్యక్రమానికి హాజరయ్యారు. గత 20 సంవత్సరాలుగా సంస్థ చేసిన కృషి, ఇందులో భాగంగా సుస్థిర వ్యవసాయం, వనమూలికా వైద్యం, న్యాయ సహాయం, ప్రభుత్వ పధకాల అందుబాటు, ప్రత్యామ్నాయ ఇందన వనరుల అభివృద్ధి వంటి రంగాలలో చేపట్టిన వివిధ రకాల కార్యక్రమాలు, శిక్షణల గూర్చి సంస్థ కో-ఆర్డినేటర్ వి. రవీంద్ర వివరించారు. అనంతరం సంస్థతో కలసి గ్రామ స్థాయిలో తమ తోటి ఆదివాసీల కోసం అంకిత భావంతో పనిచేస్తున్న ఆదివాసీ యువ సామాజిక కార్యకర్తలను సంస్థ సన్మానించింది. ఈ సందర్భంగా మాట్లాడిన కార్యకర్తలు పాత, కొత్త కార్యకర్తలందరినీ కలిపి ఒక వేదికపైకి తేవడం చాలా సంతోషంగా వుందని, దీని వల్ల అందరి మధ్య మంచి సంబంధాలకు ఉమ్మడి కృషికి అవకాశాలు బాగా పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో లయ సిబ్బంది ఎన్. శ్రీనివాస్, డి. లోవ రాజు, సత్యన్నారాయణ, అన్నపూర్ణ, సునీత, 'వికాసిని' సభ్యులు పాల్గొన్నారు.



**శ్రీకాకుళం & విజయనగరం :** శ్రీకాకుళం జిల్లాలో కొత్తూరు మండలం, గొట్టుపల్లి పంచాయితీ కాకరగూడ గ్రామంలో 44 మంది, తాబేలు వలసలో 48 మంది, విజయనగరం జిల్లాలోని గుజ్జువాయి పంచాయితీ జి. కొత్తగూడలో 32 మంది, కురుపాం మండలం ఒబ్బంగి పంచాయితీ తిరుఖ్యాలిగూర్‌లో 48 మంది, గుమ్మలక్ష్మీపురం మండలం, మండ పంచాయితీలోని మల్లుగూడలో 27 మంది, పాచిపెంటలో 50 మంది ఆదివాసీ యువతతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ప్రధానంగా ఆదివాసీలకు ప్రభుత్వ పథకాలు, రాజ్యాంగ హక్కులు, షెడ్యూల్డ్ గుర్తింపు, 'పెసా', అటవీ హక్కులు, ఉపాధి హామి చట్టాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారం, యువత పాత్రపై చర్చలు కొనసాగాయి, ర్యాలీలు నిర్వహించారు.

**ఇ. గౌరీ శంకర్, ఎన్. శ్రీనివాసరావు, టి. కాంతారావు**

# వెబ్‌లేండ్ (చిత్ర) విచిత్రాలు

'వెబ్‌లేండ్' పేరుతో కంప్యూటరీకరించిన భూమి రికార్డులు రైతులకు, ముఖ్యంగా దళిత, ఆదివాసీ, పేదరైతులకు శాపంగా మారాయి. మండల రెవెన్యూ కార్యాలయంలోని కంప్యూటరు ముందు కూర్చొని, 'డిజిటల్ కీ' ద్వారా క్షణాలలో రికార్డులను తారుమారు చేయడం ఇప్పుడు సులువయ్యింది. ఆన్‌లైన్ రికార్డులోని తప్పులను సరి చేసుకోవాలంటే బాధిత రైతు ఈ-సేవా కేంద్రంలో ఛలాన కట్టాలి. వి.ఆర్.ఒ. నుండి తాశీల్దారు వరకు ముడుపులు చెల్లించుకోవాలి. 'ప్యాకేజి' క్రింద పనులు చేసి పెట్టే దళారీలు ఇప్పుడు తయారయ్యారు. వారు క్షణాల్లో మీ భూముల విస్తీర్ణం పెంచగలరు లేదా తగ్గించగలరు. ఉదాహరణకు కొన్ని కేసులు చూద్దాం.

విశాఖపట్నం జిల్లా, రావికమతం మండలం, చీమలపాడు పంచాయితీ కళ్యాణలోవ రెవెన్యూ గ్రామంలో దూకులంపాడు అనే శివారు గ్రామం వుంది. ఇక్కడ గదబ తెగకు చెందిన ఆదివాసీలు జీవిస్తున్నారు. వీరిని ప్రభుత్వం ప్రత్యేక ఆదిమ తెగలు (పి.వి.టి.జి.)గా గుర్తించింది. చీమలపాడు రెవెన్యూ సర్వే నెం. 153/4 ఈదల జోగి తండ్రి సోమన్న పేరున 14 ఎకరాల మెట్టు భూమి వుంది. ఈ భూమికి ప్రస్తుతం ఇద్దరు మహిళలు వారసులుగా వున్నారు. వారికి చదువులేదు. ఆన్‌లైన్ తతంగం గూర్చి తెలీదు. కొందరు బ్రోకర్లు రెవెన్యూ అధికారులతో చేతులు కలిపారు. ఈదల జోగిని ఈదల జోగిరాజుని, తండ్రిపేరు సోమన్నను పైడయ్యగా ఆన్‌లైన్‌లో మార్చేసారు. ఈదల జోగిరాజు, తండ్రి పైడయ్య అనే మరో వ్యక్తి దూకులంపాడులో వుంటున్నాడు. అతన్ని భూమిలేని పేదవానిగా గుర్తించి ప్రభుత్వం డి-పట్టా మంజూరు చేసి వుంది. ఈదల జోగిరాజు, అతని కుమారులకు కొంత నగదు ఆశ చూపించి చోడవరం సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో 11 ఎకరాల భూమిని బ్రోకర్లు వేరే వారి పేర రిజిస్ట్రేషన్ చేయించేసారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే తాశీల్దారు కొన్నవారి పేర్లను ఆన్‌లైన్ 1-బిలో, అడంగళ్‌లోకి తెచ్చేసాడు. దాంతో వారు పట్టాదార్లయిపోగా నిజమైన హక్కుదార్లు భూమిలేని పేదలైపోయారు.

రూర్కి స్టీల్‌ప్లాంట్‌లో డిప్యూటీ మేనేజరుగా పనిచేసి పదవీ విరమణ చేసిన సూర్యనారాయణ గారు పరవాడ మండలం తాడి గ్రామంలో 20 ఏళ్ల క్రిందట 48 సెంట్లు కొనుక్కొన్నారు. అందులో ఒక ఇళ్ళు కట్టుకొని జీవిస్తున్నారు. మిగిలింది ఖాళీగా వుంది. ఇది ఎన్‌హెచ్-5 జాతీయ రహదారి ప్రక్కన వుంది. రోడ్డు విస్తరణ, పారిశ్రామీకరణ కారణంగా అక్కడ స్థలాల రేట్లు బాగా పెరిగాయి. ఆన్‌లైన్ 1-బి రికార్డులో 12 సెంట్లు విస్తీర్ణం తక్కువ చూపిస్తుంది. ఇదే విషయాన్ని ఆయన పరవాడ మండలం తాశీల్దారుకు ఫిర్యాదు చేసారు. 20,000 రూ॥లు లంచం ఇస్తే రికార్డు సరిచేస్తామని మధ్యవర్తులు సూర్యనారాయణకు చెప్పారు. అందుకు ఆయన నిరాకరించడంతో ఇప్పటికీ అలాగే వుంది. ఈ 12 సెంట్లు మార్కెట్ విలువ 50 లక్షల వరకు వున్నప్పుడు 20 వేలు ఎందుకివ్వరని రెవెన్యూ అధికారులు తనను ప్రశ్నిస్తున్నారని ఆయన వాపోతున్నారు.

విశాఖజిల్లా, నక్కపల్లి మండలంలో వేంపాడు అనే గ్రామం వుంది. పెట్రో కెమికల్ (పి.సి.పి.ఐ.ఆర్.) కారిడారు కోసం ఈ గ్రామాలలో భూసేకరణ జరుగుతుంది. స్థానిక అధికార పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు కలిసి అదే గ్రామంలోని కొండ పోరంబోకు భూములకు డి-పట్టాలు ఇచ్చినట్లుగా ఆన్‌లైన్ 1బిలో కొన్ని పేర్లను ఎక్కించారు. డి-పట్టా భూమికి ఎకరాకి 12 లక్షలు వరకు నష్టపరిహారం వచ్చే అవకాశం వుంది. ఈ విధంగా సుమారు 12 కోట్లు కొట్టేయడానికి పక్కా ప్రణాళిక రూపొందించారు.

వెబ్‌లేండ్‌లో పెట్టిన భూమి రికార్డులను ఆన్‌లైన్‌లో ఎవరైనా చూడవచ్చు. అయితే రికార్డులలో చేసిన మార్పులు, చేర్పుల సమాచారం "డిజిటల్ కీ" వున్న రెవెన్యూ అధికారులు మాత్రమే చూడగలరు. కనుక రికార్డులో ఎప్పుడు, ఎవరు, ఎలా మార్పులు చేసారో రైతుకు తెలిసే అవకాశం లేదు. ఋణాల కోసం బ్యాంకుకు లేదా అమ్మకం, తనఖాల కోసం రిజిస్ట్రారాఫీసుకు వెళ్ళినపుడు మాత్రమే రైతులకు ఆన్‌లైన్‌లో వున్న తప్పులు గూర్చి తెలుస్తుంది.

భూమి రికార్డులను ఆన్‌లైన్‌లో వుంచడం మంచిదే, అయితే వాటికి చట్టబద్ధత కల్పించి, మండల రెవెన్యూ కార్యాలయంలో వున్న రికార్డులకు, రైతుల వద్ద వున్న పాసు పుస్తకాలకు విలువ లేకుండా చేయడంతోనే అసలు సమస్య మొదలయింది.

# ఆదివాసీ యువతకు బోర్ వెల్ రిపేరింగ్ పై శిక్షణ

లయ, యువత మరియు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆదివాసీ యువతకు తేది. 11-07-2016 నుండి 17-07-2016 వరకు అడ్డతీగలలోని వనమూలికా వైద్య మరియు పరిశోధన కేంద్రం 'వనంతరం' నందు వారం రోజులపాటు బోర్‌వెల్ రిపేరింగులో శిక్షణ నిర్వహించబడింది. తూర్పు గోదావరి మరియు పాడేరు రెండు ఏజెన్సీ ప్రాంతాల నుండి పది, పది చొప్పున 20 మంది ఆదివాసీ యువకులు శిక్షణలో పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని అడ్డతీగల గ్రామ సర్పంచ్ పప్పుల చిట్టెమ్మ గారు ప్రారంభిస్తూ, ఆదివాసీ యువతకు ఇది ఒక మంచి స్వయం ఉపాధి అవకాశమని, దీన్ని ట్రైనీస్ బాగా ఉపయోగించుకోవాలని కోరుతూ, యువతకు ఇటువంటి శిక్షణలను అందిస్తున్న సంస్థను అభినందించారు. సంస్థ ప్రాంతీయ నిర్వాహకులు జి. బుల్లియ్యగారు, సంస్థ ఇంతవరకూ ఇస్తూ వచ్చిన శిక్షణలకు కొంత భిన్నంగా, దీనిలో యువతకు వ్యక్తిగత సామర్థ్యాలను, స్వయం ఉపాధిని కల్పించే శిక్షణను అందిస్తుందని, దీనికి ఏజన్సీ ప్రాంతంలో మంచి డిమాండు కూడా ఉందని, కాబట్టి సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా తోడ్పడాలని కోరారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరింత మందికి శిక్షణను ఏర్పాటు చేసే అవకాశం కూడా వుందని, దీని వల్ల ఆదివాసీ గ్రామాల్లో మంచినీటి సమస్య కూడా తీరుతుందని ఆశిస్తున్నామని అన్నారు.



ఈ రంగంలో అనుభవజ్ఞులైన ఇద్దరు సాంకేతిక నిపుణులు డి. భీమవరం నుండి నెమలిపురి సత్యన్నారాయణ గారు మరియు అడ్డతీగల నుండి జి. రాంబాబుగారు యువతకు శిక్షణను నేర్పించేందుకు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. వీరు విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ క్లాసులు కూడా ఎంతో శ్రద్ధగా నేర్పించారు. శిక్షణలో భాగంగా బోర్‌వెల్ (చేతిపంపు) పనిచేసే విధానం, చేతి పంపుకు లోపల, బయట వుండే వివిధ భాగాలు, వాటిలోని పనిముట్లు, వాటిని ఊడదీయడానికి, బిగించడానికి ఉపయోగించే రెంచ్‌లు, ఇతర పరికరాల గురించి, అలాగే ఏ భాగానికి మరామత్తులు అవసరమో ఎలా తెలుసుకోవాలో, సమస్యను గుర్తించడం ఎలాగో కూడా పూర్తిగా వివరించడమే కాకుండా, ప్రత్యక్షంగా వారికి చూపించడానికి అడ్డతీగల, వీరవరం వంటి చుట్టుప్రక్కల గ్రామాల్లో పాడైపోయివున్న బోర్లను విప్పించి, వారిచే బాగు చేయించారు. ఈ విధంగా ఈ 7 రోజుల్లో 15 బోర్‌వెల్స్ బాగుపడి, ప్రస్తుతం పని చేస్తున్నాయి.



శిక్షణలో పాల్గొన్న యువత 7 రోజుల్లో బోర్ వెల్ రిపేరు చాలా బాగా నేర్పించారని, తాము ఇప్పుడు స్వయంగా రిపేరు చేయగలుగుతామనే నమ్మకం కలిగిందని, ఇక నుండి తమ తమ గ్రామాల్లో ఈ వృత్తిని చేపట్టి స్వయం ఉపాధిని పొందుతామని భరోసా ఇచ్చారు. 'పరిచయ్' ఫీల్డ్ కో-ఆర్డినేటర్ ఇ. గౌరీశంకర్ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. అలాగే పాడేరు ఏరియా ఫీల్డ్ కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ సహకారాన్ని అందించారు.

**ఇ. గౌరీశంకర్**

ఫీల్డ్ కో-ఆర్డినేటర్, అడ్డతీగల